కర్నూలు | నంద్యాల
వార్త
20 ఆగస్టు , 2024 మంగళవారం పేజీలు 4

## వాన కురిసినా ... తేళ్ల తో భక్తుల సరదాలు..!

**- పట్టుకున్న తేళ్లను శ్రీ కొండలరాయుడుకు పూజలు**

**కోడుమూరు,ఆగష్టు 19, ప్రభాతవార్త :**
శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా మూడవ సోమవారం రోజున పట్టణ శివారులోని కొండపైన వెలసిన శ్రీ కొండల రాయుడు సన్నిధి దగ్గర జరిగిన తేళ్ల పండగ వేడుకలు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు ప్రారంభ సమయంలో జోరుగా వాన కురిసింది. ఈ వానను లెక్క చేయకుండా కొండపైన జరిగిన తేళ్ల పండుగ వేడుకలకు ప్రజలు భారీగా తరలొచ్చారు. కొండపైన ఉన్న రాళ్ల కింద ఉండే తేళ్ల కోసం భక్తులు పోటీ పడ్డారు. ఆ తేళ్లను పట్టుకున్న వారంతా వెంటనే వాటిని ఆలయం దగ్గరకు తీసుకు వెళ్లి స్వామి విగ్రహంపై ఉంచి విశేషంగా పూజులు గావించారు. భక్తులంతా తేళ్లతో ఆటలు ఆడుకూంటా వాటితో సరదాలు చేసుకున్నారు. ఈ కొండపైన భక్తులు పట్టుకునే తేళ్లు ఏ ఒక్కరినీ కుట్టవు. కుట్టినా వాటి నుంచి విషయం ఉండదు, అందుకే వాటి కోసం భక్తులు సేకరించిన తేళ్లు పట్టుకునేందుకు ఏ మాత్రం జంకకుండా వాటిని పట్టుకునేందుకు జనం ఎగబడ్డారు. ఈ ఏడాది కూడా ఇక్కడ జరిగిన పండుగ వేడుకలు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా తేళ్ల పండుగ వేడుకలు జరిగాయి. ఉత్సవ వేడుకలు హాజరైన భక్తులకు అక్కడి ఆలయ ధర్మకర్త రామమనోహర్‌రెడ్డి ప్రత్యేక వసతులను ఏర్పాటు చేశారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటి వారు తీర్థ ప్రసాదాలను అందించారు.





## హత్యకు కారకులైన నింధితులను.. ఉపేక్షించబోము

**- ఎమ్మెల్యే పార్థసారథి**

**ఆదోని,ఆగస్టు 19,ప్రభాతవార్త**
బిజెపి కార్యకర్త శేఖన్న హత్యకు కారకులైన నింధితులను ఉపేక్షించబోమని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో హత్యకు గురైన బిజెపి కార్యకర్త శేఖన్న పార్థివ దేహాన్ని ఆదోని ఏరియా ఆసుపత్రి నందు ఎమ్మెల్యే పార్థసారథి పరిశీలించారు. హత్యకు సంబంధించినటువంటి వివరాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. హత్యకు గల కారణాలు తెలుసుకోవడానికి మరియు నింధితులను పట్టుకోవడానికి 3రకాల బ్యాచీలుగా డిపార్ట్‌మెంట్ వారు గాలిస్తున్నారన్నారు. హత్య చేసిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం చాలా భాదాకరమన్నారు. శేఖన్న కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



## శ్రీ రాఘవేంద్రస్వామికి.. ప్రత్యేక పూజలు

- ఘనంగా అశేష భక్తులమధ్య శాఖోత్సవం
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**మంత్రాలయం,ఆగస్టు 19,ప్రభాతవార్త:**
ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో 353వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాలలో రెండవరోజులో భాగంగా శ్రీరాఘవేంద్రస్వామి మూలబృందావనానికి పీఠాధిపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేకువజామునుండే సుప్రభాతసేవ, నిర్మల విసర్జనసేవ, ఉత్సవరాయర పాదపూజ, అష్టోదకం, కనకాభిషేకం, పల్లకిసేవ, మూలరాములపూజ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రవచన మంటపంలో మైసూరుకు చెందిన విద్వాన్ మాథారిష్వాచార్ చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది.అనంతరం స్వామివారిని శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తులమధ్య చెక్క,వెండి,స్వర్ణ రథాలపై ఉంచి ఊరేగించారు.రాత్రి సమయంలో శాఖోత్సవంలో భాగంగా వివిధ రకాల కూరగాయలకు మంగళ హారతిఇచ్చి విశేష పూజలు నిర్వహించారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:**
శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మైసూరుకు చెందిన నాదలహరి సంగీత వాద్యబృందం వారు చేసిన తాళవాద్య సంగీతం భక్తులను విశేషంగా అలరించింది. అదేవిధంగా బెంగళూరు పట్టణానికి చెందిన పుత్తూరు నరసింహనాయక్ చేసిన దాసవాణి సాహిత్యం ఆకట్టుకుంది.పుత్తూరు పట్టణానికి చెందిన నృత్యోపాసన కళా అకాడమీ వారు చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి,ద్వారాపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.





## చట్టపరంగా న్యాయం

**- జిల్లా ఎస్పీ బిందు మాధవ్**

**: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 97 ఫిర్యాదులు**

**కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జి. బిందు మాధవ్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 97 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## శ్రీశైలంలో టాటా హిటాచ్ అక్రమాల పుట్ట ఎంత...!?

శ్రీశైల మల్లన్నక్షేత్రంలో త్రవ్వేకొద్ది ఇంజనీరింగ్ విభాగం అవినీతి అక్రమాల చిట్ట,పుట్ట కదులుతుంది.తీగలాగితే డొంక అంతా కదులుతుందన్న చందంలా దాపురించింది.ఇంజనీరింగ్ పనుల్లో వినియేగించుకునేందుకు టాటా హిటాచ్,జేసిపిలు దేవస్థానం 2022,2023వ సంవత్సరమునకుగాను టెండర్ ప్రక్రియ ద్వారా మిషన్లును రావులపాలేం గుత్తేదారుడి నుండి వినియేగించుకొవడం జరుగుతుంది.ఈ నేపథ్యంలోనే గుత్తేదారునికి,ఇంజనీర్లుకు అంతర్గత ఓప్పందం ఏమైన కుదుర్చుకున్నారా...?అన్న అనుమానాలు బలపడే విధంగా నీకు సగం-నాకు సగం అన్న చందంలా హిటాచ్,మిషన్లు గంట పనిచేస్తే ఎక్కువగా పని గంటలు చేసినట్లుగా రికార్డు చేసుకుంటూ కొందరు ఇంజనీర్లు సోమ్ము చేసుకుంటున్నారన్నా ఆరోపణలు స్థానిక గుత్తేదారుల్లో చర్చానీయాంశంగా మారింది.



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు19, ప్రభాతవార్త**
పేరుకు మాత్రమే టెండర్ ప్రక్రియ అంతా లోగుట్టుగా జరిగిపోతుందని ఇక ఎముంది శ్రీశైలక్షేత్రంలో వినియేగించే మిషన్లు అన్ని రావులపాలేం గుత్తేదారుల కనుసన్నల్లో శ్రీశైలం ఇంజనీర్లు పనిచేస్తున్నారని కొందరు గుత్తేదారులు ఆరోపణులు గుప్పిస్తున్నారు.స్థానికంగా మిషన్లు ఉన్నప్పటికి అవకాశం లేకుండా కొందరు ఇంజనీర్లు పతకం రచిస్తూ తమకు అనుకూలమైన వారికి టెండర్‌ను అప్పగించే ప్రయత్నం చేస్తు తమకు అన్యాయం చేయడం జరుగుతుందని గతంలో మిషన్లు పెట్టి పనులు చేసినప్పటికి స్థానిక గుత్తేదారులు బిల్లుల చెల్లింపుల్లో జాపయ్యం చేస్తు ఇబ్బందులుకు గురిచేసారని వాపోతున్నారు.అదే విధంగా మిషన్‌ను లాగ్‌సీట్ లేకుండా ఎ ఏరియాల్లో ఎన్నిగంటలు పనిచేసింది అనేది కొలతలు వేసి ఏంబి రికార్డు చేయాల్సి ఉండగా దానిని పాటించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు రీడింగ్ చూసి ఇష్టం వచ్చినట్లుగా బిల్లులు చెల్లింపులు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఈ రావులపాలేం మిషన్లు వేనుక కొందరు ఇంజనీర్లు వారి లాబాపేక్ష చూసుకుంటూ

• వివరాలు 2లో

## రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలన నడుస్తోంది..!

**- పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**



**గడివేముల, ఆగస్టు19, ప్రభాతవార్త;**
రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నారా లోకేష్ రెడ్ బుక్ పాలన నడుస్తోందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గడివేములజెడ్పీటీసీ ఆర్‌బి చంద్రశేఖర్‌రెడ్డి పొలంలో రెండు రోజుల క్రితం కొంతమంది జామచెట్లను నరకడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సోమవారం మండలకేంద్రంలోని ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి పొలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దౌర్జన్యాలు, బెదిరింపులు, గలాటాలు ఎక్కువ చేస్తున్నారన్నారు. గతంలో మండలంలోని ఉండుట్ల గ్రామంలో వైసీపీ నాయకులు రవీంద్రారెడ్డిపై దాడి చేశారని, గడివేములలో వైసీపీ కార్యకర్త బంకును కాల్చి వేశారన్నారు. అలాగే జెడ్పీటీసీ ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి పొలంలో డ్రిప్ పైపులు, లైన్ పైపులు మరియు స్టోరేజ్ రూమును దగ్ధం చేశరని, ఈ సంఘటన మరువక ముందే రెండు రోజుల క్రితం 27 జామ చెట్లను నరికి వేయడం చాలా బాధాకరమన్నారు. టీడీపీ నాయకుల దౌర్జన్యాలపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోకుండా టీడీపీ నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఇంతవరకు దౌర్జన్యంచేసిన వారిపై చర్యలు తీసుకోలేదన్నారు. ఎవరికి అధికారం శాశ్వతం కాదని, రాబోయే కాలంలో వైఎస్సార్సీపీ పార్టీ కచ్చితంగా వస్తుందన్నారు. 2019 నుంచి 2024 వరకు వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ వారిపై ఎలాంటి దౌర్జన్యాలు, అరాచకాలు చేయడం ఏమి అని ప్రశ్నించారు. జెడ్పీటీసీ ఆర్.బి.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గడివేముల మండలకేంద్రంలో గత 15 సంవత్సరాల నుంచి ఎలాంటి గొడవలు గానీ, దౌర్జన్యాలు గానీ లేవని, ప్రస్తుత టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గడివేములలో దౌర్జన్యాలు, అరాచకాలు, బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి వాటికి భయపడేది లేదన్నారు. ఆస్తినష్టం కలిగించినంత మాత్రాన ఆర్థికంగా బలీనం చేయలేరన్నారు. టీడీపీ నాయకులు చేసే బెదిరింపులకు దౌర్జన్యాలకు కచ్చితంగా దేవుడు ద్వారా శిక్ష అనుభవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాలచిన్ని, ఎంపీటీసీ మహేశ్వర్‌రెడ్డి, దేశం నాగేశ్వర్‌రెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, పోగుల చంద్రశేఖర్‌రెడ్డి, గని ప్రతాపరెడ్డి, సి.వి.రమణయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, గని ప్రతాపరెడ్డి, సి.వి.రమణయ్య, చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, కరిమద్దెల పుల్లయ్య, బండపల్లి రమేష్, నభిరసూల్, బొరుగుల శీను తదితరులు పాల్గొన్నారు.

## సీఎంవో నుండి వచ్చిన పిటిషన్లపై ప్రత్యేక దృష్టి

**: అర్జీల పరిష్కారంలో గడువు దాటితే చర్యలు**

**కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన పిటిషన్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్షించారు.. అర్జీలపరిష్కారంపై సీఎంవో కార్యాలయం నుండి ప్రత్యేకంగా పర్యవేక్షణ జరుగుతోందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమస్యల పరిష్కారం లో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. గడువు లోపు అర్జీలకు పరిష్కరించాలని, గడువు దాటితే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. లాగిన్ ఉన్న ప్రతి అధికారి ప్రతి రోజు సాయంత్రం తప్పనిసరిగా లాగిన్ ఓపెన్ చేసి అర్జీలు వచ్చాయేమో చూడాలని, తదుపరి గడువు లోపు వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు..అర్జీలు రీఓపెన్ కాకూడదని, ఒకవేళ రీఓపెన్ అయితే జిల్లా అధికారే బాధ్యత వహించాలన్నారు.. రీఓపెన్ అయిన దరఖాస్తును పరిశీలించి, ఏ విధంగా పరిష్కరించారు, ఏవిధంగా ఎండార్స్మెంట్ ఇచ్చారని పరిశీలించి అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదుల సెల్ కు సంబంధించిన ఆడిటింగ్ టీములు కూడా రీఓపెన్ కేసులను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు..సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్,రెవెన్యూ కు సంబంధించిన పిటిషన్లు 80 శాతం వస్తున్నాయని, అందువల్ల ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులతో ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు..ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జిల్లాకు సంబంధించి 94 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 23 పరిష్కారం కాగా 71 పెండింగ్ ఉన్నాయని, వీటికి త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు..ఆయా శాఖల్లో గడువు దాటినా పరిష్కారం చూపని అర్జీలు, రీ ఓపెన్ అర్జీలపై కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ అర్జీల పరిష్కారాన్ని తేలిగ్గా తీసుకోవద్దని ఆయా శాఖల అధికారులను హెచ్చరించారు..కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## నాగులూటి చెంచు గూడెంలో నల్లజాతి పశువుపై.. పెద్దపులి పంజా

**: సోమవారం తెల్లవారు జామున భయందోళనలో చెంచు గూడెం గిరిజనులు**
**: గాయాలైన పశువుకు చికిత్స అందిస్తున్న యాజమాని అర్తి అంకన్న**
**: అటవీశాఖ అధికారులకు పెద్దపులి సంచారంపై ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదు**

**ఆత్మకూరు,ఆగష్టు19,ప్రభాతవార్త:**
నల్లమల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న చెంచు గిరిజన గూడెలలో పెద్దపులి సంచరిస్తు కట్టేసిన నల్లజాతి పశువులపై దాడి చేయడం జరుగుతుందని ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని నాగులూటి రేంజ్‌లో సోమవారం తెల్లవారుజామున పెద్దనాగులూటి చెంచు గూడెంలో పెద్దపులి గేదపై దాడి చేసిన్నట్లు గూడెంకు చెందిన అర్తి అంకన్న మీడియాకు వివరించారు. వారు తెలిపిన వివరాలు గత వారం రోజుల నుంచి నాగులూటి చెంచు గూడెంలో పెద్దపులి సంచరిస్తుందని అటవీశాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన ఫలితం శూన్యంగా మారిందని గుర్తు చేశారు. ప్రతి రోజు తెల్లవారుజామున గూడెంలో నిద్రపోతున్న సమయంలో పెద్దపులి అరుపులు వేస్తూ నల్లజాతి పశువులపై దాడిచేస్తుందని గుర్తు చేశారు. నా గేదకు మెడపై ముందు బాగన నోటితో పట్టుకోని వీపుకు వెనుకబాగన పలు చోట్ల గేదపై పెద్దపులి దాడి చేయడంతో రక్తం అధికంగా కారుతుండడంతో వెంటనే పశు సంవర్ధక వైద్యాధికారులకు సమాచారం ఇచ్చి నా గేదకు శస్త్ర చికిత్స నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.





## రక్షబంధం ఎంతో గొప్పది.. అన్నచెల్లల ప్రేమానురాగాలకు చిహ్నం

**నంద్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్తప్రతినిధి :**
రక్షాబంధము ఎంతో పవిత్రమెనదని అన్నచెల్లెల ప్రేమానురాగాలకు ప్రతిరూపమే ఈ రక్షబంధమని అళ్లగడ్డ ఎంఎల్‌ఎ భూమా అఖిలప్రియ అన్నారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని రాష్ట్ర విద్యా మానవవనరుల శాఖ మంత్రి నారాలోకేష్‌కు సోమవారము అళ్లగడ్డ ఎంఎల్‌ఎ భూమి అఖిలప్రియ రాఖీ కట్టారు.ఈసందర్భముగా నారావారి కుటుంబానికి భూమా వారికి కుటుంబానికి చాతా కాలం నుండి అన్నాచెల్లెల బంధం కొనసాగుతున్నది అ బంధం తోనే ప్రతి ఏటా రాఖీ పౌర్ణమి రోజున మాయువనాయకుడు రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌కు రక్షాబందం కట్టుతున్నామని చెప్పారు.



## ఎమ్మెల్యే సమక్షంలో వార్డు మెంబర్లు టీడీపీలో చేరిక

**నందికొట్కూరుటౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
మండలంలోని బ్రాహ్మణకొట్కూరులోని ఇద్దరు వార్డు మెంబర్లు, కొందరు వైసీపీ నాయకులు సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెదేపా నాయకుడు ఉదయ్‌కిరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో 11వ వార్డు మెంబర్ లక్ష్మన్న, 14వ వార్డు మెంబర్ ఏసురత్నం, వైసీపీ నాయకులు మధు, ఖాదర్, సురేష్ తదితరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సర్వోత్తమరెడ్డి, పుల్లన్న, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.



## ఎపిలో బారీ మద్యం కుంభ కోణంలో బోణీ.. అరెస్టుకు రంగం..!?

**నంద్యాల, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి :**
తెలంగా, డిల్లీ మద్యం కుంభ కోణంకు దీటుగా ఎపిలోమద్యం కుంభకోణంబయట పడనుంది, వందకోట్లకే తీహార్లో చాలా మంది నెలల తరబడి చిప్పకూడు తింటున్నారు. దానికి వందరెట్లు పెద్ద భూకంపంలాంటి వేలకోట్ల మద్యం కుంభకోణంలో తయారి నుంది ఇష్టము వచ్చిన లేబిల్స్ వేసి క్యాష్ అండ్ క్యారీజితోబూమ్ బూమ్ చేశారనే అరోపనుల ఉన్నాయి. జనం కడ్నిలు పేగులు ఏమీ పట్టించుకోలేదు. కాని పిచ్చెకించారు. పిచ్చి మద్యంతో జనముతో మరణ మృదంగా అడారు అలాంటి వారి పాపాం పండింది, మొదట్లో అప్రూవర్ అవతానన్నాడు. డిప్యుటేషన్ మీద అదినాయకుడు తెచ్చిన వాసుదేవరెడ్డికి తరువాత దైర్యం వచ్చింది. రెండు నెలలుగా పరారీలో వుంటూ కోర్టులో బెయిల పిటిషన ప్రయత్నాలు చేశాడు కాని పలించలేదు. ఎట్టకేలకు చిక్కాడు విచారణ మోదలైంది. అప్రూవర అయ్యాడంటే తాడేపల్లె కొంపల్లో భూకంపము వస్తుందని అరోపనులు ఉన్నాయి. అక్కడ నుండి దాగుడు మూతలు అడుతూ బెంగుల్లూరు ప్యాలెస్ లో ఉన్న అదినాయకుడు ఇటీవలే రహస్యంగా కలకత్తా వెల్లివచ్చాడనే అరోపనులు వినిపిస్తున్నాయి. అయన అదు తాడేమో ఇక చిక్కడు దొరకడు అట మొత్తానికి చాలా నిదానంగా కదులుతున్నరట్లు కనిపిస్తున్న మద్యం కుంభ కోణం కేసు చాలా లోతుగా టప్ టు బాటమ్ దీని వెనుక ఉన్న ఘరానా వైకాపా ముఠా మొత్తం బొక్కలోకి పోక తప్పదిన సమాచారము జనం రక్తం తాగిన ఈ వైకాపా రాక్షసులకు ఎవరు అయ్యోని కూడ అనరు ఈ మద్యం కుంభకోణం విషయంలో షాక్ కొట్టే రేట్లతో జనాన్ని దోచుకున్న అ వ్యక్తులకు షాక్ కొట్టేలా ఉండాలి శిక్షలు ప్రిడెంట్ పేరున మీద కూడ ప్రిసిడెంట్ మెడల్ అని దేశ మొదటి పౌరుని కూడా గౌరవించకుండా అవమా నించినఈ పాపాత్ములను వదిలకూడదని అంటున్నారు. చూద్దాం ఏమి జరుగుతోందో?

## గూళ్యంలో.. భారీ వర్షం..!

**- జలమయమైన రోడ్లు... - ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**హాలహర్వి, ఆగస్టు19, ప్రభాతవార్త;**
మండలంలోని గూళ్యం, బాపురం తదితర గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. భారీ వర్షాలకు గ్రామాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. భారీ వర్షాలకు హాలహర్వి నుంచి గూళ్యం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై కత్రి వంకకు భారీగా వరదనీరు రావడంతో హాలహర్వి నుంచి గూళ్యం గ్రామానికి రాకపోకలు స్తంభించిపోయాయి. అలాగే గూళ్యం నుంచి సిద్ధాపురం కత్రి వంకకు వరదనీరు రావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గూళ్యం గ్రామంలో భారీ వర్షాలకు వరదనీరు రావడంతో ఇళ్ల మధ్య, రోడ్లపై భారీ వర్షాలు కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.



# అక్టోబరు 29న డ్రాఫ్ట్ ఎలెక్ట్రోల్ రోల్‌ను తయారు చేసుకోవాలి

- సబ్ కలెక్టర్(ఇంచార్జ్),స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(హెచ్ఎన్ఎస్ఎస్) విశ్వనాథ్



ఆదోని,ఆగస్టు 19,ప్రభాతవార్త

అక్టోబరు 29న డ్రాఫ్ట్ ఎలెక్ట్రోల్ రోల్‌ను తయారు చేసుకోవాలని సబ్ కలెక్టర్(ఇంచార్జ్),స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(హెచ్ఎన్ఎస్ఎస్) విశ్వనాథ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా రూపొందించడానికి ఆగస్టు 20నుంచి అక్టోబరు 18వ తేదీ వరకు బిఎల్ఓలు ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ చేయడం జరుగుతుందన్నారు. అక్టోబరు 19 నుండి 28వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన,అక్టోబరు 29న సంక్షిప్త ముసాయిదా ఓటర్ల జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. డిసెంబరు 24వ తేదీలోపు అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. 2025 జనవరి 6వ తేదీ నాటికి సంక్షిప్త సవరణ ఓటర్ల తుది జాబితా ప్రచురించాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచించిన మార్గదర్శకాలు తూ.చ తప్పకుండ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వర్‌రెడ్డి,ఉప తహశీల్దార్ రుద్రగౌడ్, రెవెన్యూసిబ్బంది తదితరులున్నారు.

## శ్రీశైలంలో టాటా హిటాచ్ అక్రమాల పుట్ట ఎంత...!?

(మొదటి పేజీ తరువాయి ) :వారి పనులను చక్కబెట్టుతున్నారని క్షేత్రం గుత్తేదారుల్లో గుసగుసలు వినబడుచున్నాయి.ఈ లోగుట్టు మంత్రం వేనుక కొందరు ఇంజనీర్లు లక్షాలాది రూపాయాలు సోమ్ము చేసుకుంటునా న్నరన్నా విమర్శలు లేకపోలేదు.ఈ సోమ్ము వాటాల పంపకంలోనే గుత్తేదారునికి ఎక్కువ మొత్తంలో బిల్లులు చేస్తు గుట్టు చప్పుడు కాకుండా జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు వేల్లువేత్తుతున్నాయి.ఈ వాటాల పంపిణిలో ఎవరేవరి వాటా ఎంత...?ఈ పథక రచనలో సూత్రదారులేవరు...?పాత్రదారులేవరు...?అన్నది నిగ్గుతేలాలంటే శ్రీశైలం ఇంజనీరింగ్ అక్రమాల పుట్ట కదాలాలంటే విజిలేన్స్,ఏసిబి ఆధికారులు క్షేత్రస్థాయిలో రికార్డులను స్వాదీనం చేసుకోని పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయని స్థానిక కొందరు గుత్తేదారులు కొరుతున్నారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**ఆత్మకూరు, ఆగష్టు19,ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పివి.రావు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మల్లెఏలిషా, పివి.రావు మాలమహానాడు సీనియర్ నాయకులు పెరుమల కేశాలు అన్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 21న చేపట్టే బారత్‌బంద్‌కు ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి మండలాల పివి.రావు మాలమహానాడు నాయకులు అందరు హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఆర్టీసి ఎస్సీఎస్టీ నాయకులు శీలయ్య, పాములపాడు నాయకులు అబ్రహం, అంకన్న, కొత్తపల్లి మండల నాయకులు సగినాల సురేష్, తదితరులు పాల్గోన్నారు.

## వైసీపీకి ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడి రాజీనామా

**అవుకు, ఆగష్టు 19, ప్రభాతవార్త:** వైసీపీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గ సభ్యుడుగా 2013 నుంచి పనిచేస్తున్న చెర్లోపల్లె గ్రామానికి చెందిన కొమ్మసాని కంబగిరి స్వామి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్బంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి సోమవారం లేఖ రాశారు. తమ లేఖలో ప్రత్యేక కారణాల వల్ల పార్టీ పదవికి మరియు సభ్యత్వానికి రాజీనామా చేస్తు బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా తన రాజీనామాను అంగీకరించాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

## స్మశానంలో ముళ్లకంపలు తొలగింపు

పత్తికొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త

మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో హిందూ స్మశానవాటికలో ముళ్ల కంపలు జెసిబితో తొలగించినట్లు బత్తిన లక్ష్మినారాయణ తెలిపారు. సోమవారం నలకదొడ్డి గ్రామంలోని స్మశానవాటికలో పెరిగిన ముళ్లకంపను బత్తిన లక్ష్మినారాయణ తన సొంత నిధులతో తొలగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తను పుట్టి పెరిగిన నలకదొడ్డి గ్రామంలోని స్మశాన వాటికలో శవాన్ని పూడ్చడానికి వీలులేకుండ ముళ్ల చెట్లు పెరిగాయని దీంతో స్మశానంలో ఉన్న ముళ్లచెట్లను తొలగించడం జరిగిందన్నారు. దీంతో సామాజిక సేవకు శ్రీకారం చుట్టిన సామాజిక సేవకుడు బత్తిన లక్ష్మినారాయణను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు బత్తిన జనార్ధన్,రఘుసేఖర్,బత్తిన రాజశేఖర్,హరివర్ధన్,బోయ రామాంజనేయులు, బోయ దశరథ్,కురాకల రామలింగప్ప,దేశాయ్, శ్రీనివాసులు,రవితేజ పాల్గొన్నారు.

## బంగారు ముక్కుపుడక వితరణ

**బనగానపల్లెరూరల్, ఆగస్టు19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి సోమవారం హైదరాబాద్ నగరానికి చెందిన వరు ్చయల్ ఆటో మెషిన్ వ్యాపార సంస్థ యజమాని ప్రవీణ్ అమ్మవారి మీద ఉన్న భక్తితో 1465 గ్రాములు గల వెండి నక్షత్రహారతి సమర్పించారు. దీని విలువ సుమారు రూ.1.33లక్షలు ఉంటుందని అదే విధంగా 4.830 గ్రాములు గల బంగారు ముక్కుపుడకను కూడా అమ్మవారికి సమర్పించారు. దీని విలువ సుమారు రూ.39,500లు ఉంటుందన్నారు. వీటన్నింటిని దాత కుటుంబ సభ్యులు ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మకు అందజేశారు. అనంతరం ఆలయ వేదపండితులు, ఆలయ అర్చకులు దాత కుటుంబ సభ్యులచే అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆలయ అర ్చకులు అందజేసి వేద ఆశీర్వచనాలు పలికారు.

## ఫోటో గ్రాఫర్లకు రుణాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆత్మకూరు, ఆగష్టు19,ప్రభాతవార్త:** ఫోటో గ్రాఫర్లకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ఫోటో గ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు శివ గౌడ్ అన్నారు. సోమవారం 185వ ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్బంగా ఫోటోగ్రఫి పితామహుడు లూయిస్ డ్యాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ పోటోగ్రఫి అనేది 100మాటలకు సమాదానమని అన్నారు. రాష్ట్రంలో పోటోగ్రఫి వృత్తి వలన లక్షల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు పల్లె చంద్రశేఖర్, కిట్టు, నారాయణ, రంగస్వామి, అశ్వక్, మదు, శ్రీహరి, నజీర్, తదితరులు పాల్గోన్నారు.

## ఈరన్నస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**పత్తికొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మండగిరి గ్రామ సమీపాన వెలసిన పత్తికొండ శ్రీ ఈరన్న స్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడవ సోమవారం కావడంతో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం,భస్మాభిషేకం,మహామంగళారతి తదితర పూజలను అర్చకులు చెట్టి శ్రీకాంత్ ఆచార్,నాగరాజు స్వామి,బసవరాజు స్వామిల ఆద్వర్యంలో నిర్వహించారు. మద్యాహ్నం స్వామి వారికి పల్లకి సేవ నిర్వహించి అనంతరం అన్నదాన వసతి కల్పించారు.

## మాట ఇవ్వడం కాదు..ఆ మాటను నిలబెట్టుకోవాలి..!

**ఆదోని రూరల్,ఆగస్టు 19,ప్రభాతవార్త :** నియోజకవర్గ శాసనసభ్యులు పార్థసారథి పేదలకు మాట ఇవ్వడం కాదు..ఆ మాటను నిలబెట్టుకోవాలని ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మొన్న తిక్కస్వామి దర్గా పక్కన కార్వన్‌పేటలో ఒక చెట్టు గుడిసెపై పడిపోవడం తర్వాత తమరు ఆ గుడిసెను సందర్శించడం వారి భరోసానివ్వడం ఆ ఇంటి పేదలకు ఇంటిపై పడిన చెట్టును కత్తిరించి తొలగిస్తామని మాటివ్వడం జరిగిందన్నారు. కానీ ఆ మాటలు నీటి మూటలు అయ్యాయన్నారు. ఆ ఇంటి పేదలే పాపం స్వయంగా తామే ఆ చెట్టును నరికి పక్కన వేయడం జరిగిందని ఓ పత్రిక,సోషల్ మీడియాలో చూసి అవాక్కయ్యానన్నారు. మీ పక్కన నిలబడిన రెవెన్యూ అధికారులు కేవలం ఫోటోలకు ఫోజులు ఇచ్చారు తప్ప పని చేయలేదనే విషయం మీకు తెలుసో లేక తెలియదో అసలు మీరు వారికి చెట్టు నరికి పక్కన పడేయాలని ఆదేశించారో లేదో కూడా తెలియదన్నారు. ఎప్పుడైనా మాట ఇచ్చినప్పుడు ఆ మాటను నిలబెట్టుకున్నారా..లేదా గమనించాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో మిమ్మల్ని కేవలం మాటల ఎమ్మెల్యేగా గుర్తించాల్సి వస్తుందన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో చండీహోమం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు సోమవారం శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని లోకకళ్యాణం కోసం ఆలయ వేదపండితులు పవన్‌కుమార్ శర్మ, ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మ, రామకృష్ణ శర్మల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా చండీహోమాన్ని నిర్వహించారు. ఈ హోమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మతోపాటు నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఈవో కామేశ్వరమ్మ మాట్లాడుతూ త్వరలోనే ఆలయంలో భక్తుల కోరిక మేరకు వారి సౌకర్యార్థం ప్రతి పౌర్ణమి, అమావాస్య రోజుల్లో ఆర్జిత సేవగా చండీహోమాన్ని ఆలయంలో ప్రవేశపెడతామని ఆమె తెలిపారు.

## సిఐని కలిసిన నాయకులు

**దేవనకొండ,ఆగస్టు 19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండ అప్ గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌కు నందికోట్కూరు నుండి బదిలీపై వచ్చిన సిఐ విజయభాస్కర్‌ను పలువురు టిడిపి నాయకులు,వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా సోమవారం కలిశారు. మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్, సీనియర్ నాయకులు ఉచ్చీరప్ప,రామారావు నాయుడు,మల్లయ్య, మల్లెపల్లె రంగడు,టిడిపి నాయకులు చిట్యాల రామాంజనేయులు,వల్లే వెంకటేష్(కొండన్న),డీలర్ రంగడు,ప్రభాకర్,రాజశేఖర్‌గౌడ్,వైసిపి నాయకులు ఎంపిటిసి తపాల శ్రీనివాసులు,గుండ్లకొండ సర్పంచ్ కుమారుడు గఫూర్,గుమ్మరాళ్ల వైసిపి నాయకులు నరసింహస్వామి,కొత్తపేట బాబులు మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల,దుశ్శాలువాలతో సన్మానించారు.

## ఎంపీ బస్తిపాటిని కలిసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 19, ప్రభాతవార్త:** రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామిరెడ్డి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా రాయలసీమలో సాగునీటిపై ఎంపీ నాగరాజుతో చర్చించిన బొజ్జా దశరథ రామిరెడ్డి కృషా ్ణనది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేసేలా, అలాగే పంట కాల్వలను వెడల్పు చేసేవిధంగా కృషిచేయాలని ఎంపీని కోరారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సీమలో సాగునీటి సాధన కోసం తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

## పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

హొళగుంద,ఆగస్టు 19,ప్రభాతవార్త

పేద ప్రజలకు అండగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని టిడిపి యువ నాయకులు బోయ రంగన్న అన్నారు. కోగిలతోట గ్రామ పంచాయతీ కార్యాలయానికి దేశ ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలను టిడిపి యువ నాయకులు బోయ రంగన్న,భీమేష్,అంజని,వీరేష్‌ల ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది చేతులకు అందచేశారు. ఈ సందర్బంగా బోయ రంగన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులు,ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వం రైతులు,ప్రజలకు అందించే పథకాలు సచివాలయాల్లో ఉంటాయన్నారు. గ్రామంలో సచివాలయానికి వచ్చే ప్రతి రైతుకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,టిడిపి యువ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన కాతా రమేష్‌రెడ్డి



**మిడుతూరు, ఆగస్టు19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరు మోడల్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఇంటర్ విద్యార్థులకు మండల టీడీపీ నాయకులు కాతా రామేశ్వర్‌రెడ్డి, పాఠ్య పుస్తకాలను, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు బాగా కష్టపడి ఇష్టంతో చదివితే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. టీడీపీ పార్టీ విదా ్యర్థులకు అవసరమైన సౌకర్యాలను తెచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తాడన్నారు. అలాగే కాతా రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ఓబులేష్నుఉ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంగాల శివరామిరెడ్డి, వంగాల రమణారెడ్డి, ప్రిన్సిపాల్ సలీంబాషా, వైస్ ప్రిన్సిపల్ గోవిందు, విద్యాకమిటీ చైర్మన్ శివపార్వతి, మాజీ ఎంపీటీసీ కొండా నారాయణ, లక్ష్మినారాయణ, ఇంతియాజ్ , చాంద్‌బాషా, జమాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

**మద్దికెర,ఆగస్టు 19,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని అంబేద్కర్ కాలనీ నందు శ్రీ సుంకులమ్మ దేవాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు పారా రాఘవేంద్ర,పారా భాగ్యమ్మలతో పాటు తెదేపా జిల్లా పార్లమెంట్ కార్యదర్శి గూడూరు ధనుంజయుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అక్కడున్న పుట్టలో పాలుపోసి అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హేమాంబ రావు,చెన్నంపల్లి మళ్లీ, సంజప్ప,సుంకన్న,లలిత,బొజ్జన్న,ఉలిగప్ప,నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ పూజారి విజయకుమార్ యాదవ్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేను మీకు రక్ష మీరు నాకు రక్ష మనిద్దరం సమాజానికి, దేశానికి రక్ష

**కర్నూలు విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా మాతృశక్తి దుర్గా వాహిన విభాగం ఆధ్వర్యంలో సోమవారం సమాజ సేవలో నిరంతరం తరించే "రక్షణ" మరియు "వైద్య" విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు రక్షాబంధన్ సందర్బంగా రక్షలు కట్టి నేను మీకు రక్ష మీరు నాకు రక్ష మనిద్దరం సమాజానికి, దేశానికి రక్ష అన్న విషయాన్ని తెలియజేస్తు నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఆభయాంజనేయస్వామి ప్రఖండ నుండి జిల్లా మాతృశక్తి సహసంయోజక పావని ఆధ్వర్యంలో నాల్గోవ పట్ ్టణ సర్కిల్ పోలీస్ అధికారికి, ఎస్ఐకి, రైటర్‌కు రక్షలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న వరసిద్ది వినాయక ప్రఖండ నుండి జిల్లా దుర్గా వాహిని కన్వీనర్ లక్ష్మీ ఆధ్వర్యంలో కార్యకర్తలు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ అధికారి మురళీధర్‌రెడ్డికి రక్షలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈపూరి లక్ష్మీ కర్నూలు జిల్లా దుర్గా వాహిని సంయోజిక, చాకలి సరస్వతి శ్రీ వరసిద్ది వినాయక ప్రఖండ దుర్గా వాహిని సంయోజిక, సల్కాపురం నాగలక్ష్మీ, సల్కాపురం బాబురావు, ఉపాధ్యక్షులు చాకలి గిరిబాబు, జిల్లా సహాయ కార్యదర్శులు ఈపూరి నాగరాజులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి ఆపరేషన్ కొరకు కర్నూలు వెళ్లి అహ్లె హదీస్ యువజనుల బృందం

**హొళగుంద,ఆగస్టు 19,ప్రభాతవార్త :** జమాత్ అహ్లె హదీస్ యువత ఆద్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 15న నిర్వహించిన ఉచిత మెగా వైద్య,రక్తదాన శిబిరంలో వైద్యుల పరీక్షల అనంతరం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత కంటి ఆపరేషన్లు మరియు మేజర్ హృదయ సంబంధిత సమస్యల చికిత్స అవసరమైన వారితో సోమవారం అహ్లె హదీస్ యువజనుల బృందం కర్నూలుకు బయలుదేరింది. ఈ సందర్బంగా యువజన బృందం మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా చక్ర హాస్పిటల్ కర్నూలు వైద్యుల స్వచ్చంధ సహకారంతో హొళగుంద మండలం నుండి బయలుదేరిన బృందంలో 8మందికి ఉచిత కంటి ఆపరేషన్లు జరిగినట్లు తెలిపారు. వైద్యులు మరియు హృదయ సంబంధిత సమస్యలు గల మరో ఇద్దరికి ప్రస్తుతానికి ఆపరేషన్ అవసరం లేదని సూచించారని తెలిపారు. గ్రామపెద్దలు,ప్రజల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని నిర్వాహకులు తెలిపారు. యువజనుల బృందానికి వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలు,వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంట సాగుదారుడికే పంట నమోదు

- విఆర్‌ఓలు,రైతుసేవా సిబ్బందితో సమీక్ష సమావేశం...

**వెల్దుర్తి,ఆగస్టు19,ప్రభాతవార్త :** పంట సాగుదారుడికే పంట నమోదు చేస్తారని మండల తహశీల్ ్దర్ చం ద్రశేఖర్‌వర్మ,పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్ అన్నారు.మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాష ఆధ్వర్యంలో విఆర్‌ఓలు,రైతుసేవా కేంద్రాల సిబ్బందితో పంటనమోదుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంటసాగు చేసిన ప్రతి రైతు పంటపొలంలో పంటనమోదు చేసుకోవాలని సూచించారు. పంటనమోదు ప్రక్రియ విఆర్‌ఓలు,సర్వేయర్లు,రైతుసేవాకేంద్రం సిబ్బంది సమన్వయంతో తప్పులు లేకుండా చేయాలని ఆదేశించారు.కౌలుపై సాగుచేస్తున్న కౌలురైతులకు పంట నమోదు చేయాలన్నారు.కౌలురైతులకు పంటనమోదు చేయడంతో భూయజమానులకు ఎటువంటి నష్టం జరుగదన్నారు.కౌలుపై సాగుచేస్తున్న వారికి కౌలుకార్డులు వెంటనే మంజూరు చేయాలని విఆర్‌ఓలకు తహశీల్దార్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్,తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ,డిటి ధనుంజయరెడ్డి, మండల వ్యవసాయాధికారి ఏఓ అక్బర్‌బాష,ఆర్ఐ మస్తాన్,ఏఇఓ విలసిత,విఆర్‌ఓలు, సర్వేయర్లు,రైతుసేవాకేంద్రాల సిబ్బంది నవాజ్,ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలతో రైతులు అభివృద్ధి

**కొత్తపల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త:** ఉద్యానవన పంటలతో రైతుల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడిఓ మేరి, ఏపీఓ రేష్మా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎన్ఆర్ఈజిఎస్ కార్యాలయం వద్ద రైతులకు మొక్కల పంపిణి చేపట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ఉద్యానవన పంటల సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చన్నారు. అందులో భాగంగానే ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా మొక్కలను రైతులకు ఉచితంగా పంపిణి చేస్తుందన్నారు. వీటిని సంరక్షించడానికి కూడ ప్రభుత్వం వేతనాలను ఇస్తుందన్నారు. మండలంలోని అయా గ్రామాలలోని 30 మంది రైతులకు 47 ఎకరాలకు చీని, మామిడి, జామ, సపోట, దానిమ్మ, కొబ్బరి, నేరేడు రకాల మొక్కలను పంపిణి చేశామన్నారు. మొత్తం 5,600 మొక్కలను రైతులకు ఇచ్చామన్నారు. వాటిని సాగుచేసుకొని రైతులు అభివృద్ధి బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ ఎపీఓ రాజునాయక్, రైతులు పాల్గొన్నారు.


## గూడూరులో యుద్ధ ప్రాతిపదికనగా పారి శుద్ధ్య పనులు

**గూడూరు,ఆగష్టు 19, ప్రభాతవార్త :** గూడూరు నగర పంచాయితీ పరిధిలోని ఆయా వార్డుల్లో అపరిశుభ్రంగా మారాయని,ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న పారిశుద్ధ్యంపై పాలక వర్గం యుద్ధ ప్రాతిపదికనగా జెసిబిలతో పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు పనులు చేయించారు. ఈ సందర్భంగా పంచాయితీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ అస్లాం మాట్లాడారు. ప్రస్తుత సీజన్‌లో అపరిశుభ్రంగా ఉంటే ఆ ప్రాంతాల్లో దోమల ఉధృతి పెరుగుతుందని, పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అందుకే ప్రజారోగ్య కోసం తామంతా యుద్ధప్రాతిపదికనగా పనులు చేయిస్తున్నామన్నారు. స్వచ్చా భారత్ కార్యాక్రమంలో భాగంగా నేడు పట్టణంలో పలు చోట్ల పారి శుద్ధ్యం తొలగింపు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ లక్ష్మన్న,వైసీపీ నాయకులు సత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసి చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**కొత్తపల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త:** కలకత్తాలోని ఆర్ జి ఆర్ ఆసుపత్రిలో మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి చంపిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎన్ సంపత్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ రాజులు డిమాండ్ చేశారు. మహిళా డాక్టరు ఆత్మకు శాంతిచేకూరాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొత్తపల్లి అంబేద్కర్ విగ్రహం నుండి బస్టాండ్ సెంటర్ వరకు కొవ్వొత్తులతో సోమవారం నిరసన ర్యాలీ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కలకత్తా ఆసుపత్రిలో డ్యూటి చేస్తున్న మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు నిందితులను గుర్తించకపోవడం చాల దుర్మార్గమని దేశవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రతే ్యక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు మహిళలపై దురాగతాలు పెరిగిపోతున్నాయని వాటికి అడ్డుకట్ట వేసేందుకు మహిళలకు ప్రతే ్యక చట్టాలు అమలు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా కలకత్తా ఘటన మరువకముందు ముంబాయిలో మరో డాక్టర్‌పై అత్యాచారం దాడులకు పాల్పడడం మన రాష్ట్రంలో భర్తను కొటి ్ట మహిళను ఎత్తుకెళ్లి అత్యాచారం చేసిన ఘటనలు జరగడం శోచనీయమన్నారు. ఈఘటనలను అరికట్టెందుకు ప్రభుత్వాలు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గూడెం రాజేష్‌కుమార్, వేంపెంట రవి, ఆశోక్, రత్నరాజు, ప్రవీణ్, చిన్న, ఉసేని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం



**ఆదోనిలీగల్, ఆగస్టు19, ప్రభాతవార్త;** స్థానిక ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్రం (బోటనీ) సబ్జెక్టును బోధించడానికి అతిథి (గెస్ట్) అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.సంజన్న తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అతిథి అధ్యాపకుల నియామకానికి సంబంధించి పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 50 శాతం ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. ఈనెల 20వ తేదీ నుంచి 22వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉందన్నారు. ఆసక్తి గల వారు సా ్థనిక కళాశాలను సంప్రదించాలన్నారు. ఈనెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు డెమో క్లాసులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## జీనియస్ గ్లోబుల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి-ఎఐఎస్ఎ

గోనెగండ్ల ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న జీనియస్ గ్లోబుల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని అల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ మండల కార్యదర్శి ఏలియా కోరారు.ఈ సందర్భంగా ఏలియా మాట్లాడుతూ జీనియస్ గ్లోబుల్ స్కూల్‌లో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ రవాణా సౌకర్యం కొరకు ఫిట్నెస్ లేని బస్సులతో అధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు.అలాగే విద్యార్థులకు అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నట్లు వారు తెలిపారు.అలాగే పాఠశాల ప్రక్కనే పెట్రోల్ బంకు ఉండడం ద్వారా విద్యార్థులకు ప్రమాదం అన్నారు.జీనియస్ గ్లోబుల్ స్కూల్ పై ఉన్నత అధికారులు స్పందించి సమగ్ర విచరణ చేయాలని వారు కోరారు.లేని పక్షంలో విద్యార్థి సంఘాలు ఉద్యమలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈరన్న,మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు19,ప్రభాతవార్త

శ్రావణ పౌర్ణమి సందర్బంగా దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు19, ప్రభాతవార్త;** కోల్‌కత్తాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్‌ను హత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆదోని పట్టణంలోని ప్రధాన రోడ్లపై నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలన్నారు. ఇలాంటి ఘటనలు ముందుందు జరగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## బిజెపి కార్యకర్త షేకన్న హత్య అమానుషం

**గోనెగండ్ల ఆగస్టు 19 ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గంలోని పెద్ద హరివాణం మండలంలో బిజెపి కార్యకర్త షేకన్నను హత్యం చేయడం దారుణంని బిజెపి ఓబీసి జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల రవినాయుడు అన్నారు.ఈ సందర ్భంగా బిజెపి ఓబీసి జిల్లా ఉపాధ్యక్షుడు గద్వాల రవినాయుడు మాట్లాడుతూ ఈ మద్యకాలంలో బిజెపి విధానాలు నచ్చి వైసిపి నుంచి బిజెపిలోకి చేరడం జరిగింది. బిజెపి కార్యకర్తపైన ఈలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే నిందుతులను కఠిన్యంగా శిక్షించాలని ఆయన కోరారు.అలాగే మృతి చెందిన బిజెపి కార్యకర్త షేకన్న కుటుంబానికి ప్రగడసానుభూతిని తెలిపారు. షేకన్న కుటుంబానికి బిజెపి పార్టీ అన్నివిధల అదుకుంటుందని ఆయన తెలిపారు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు

**కోడుమూరు,ఆగస్టు 19, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలో సోమవారం రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఒకరికొకరు రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పవిత్ర దినం రోజున అన్నా చెల్లెళ్లు,అక్కళ్లు తమ్ముళ్ల అనుబంధానికి అనురాగానికి,ప్రేమాప్యాయతలకు ప్రతీకగా రాఖీ పౌర్ణమి నిల్వడం భారతీయ పండుగల్లో రాఖీ పండుగకు ఒక ప్రత్యేకత సంతరించుకుంది. భారత సాంప్రదాయాల్లో రాఖీ పండుగకు కూడా విశిష్టత మైన స్థానంను ఏర్పడడం హిందుజాతికి గర్వకారణం. అందుకే ఈ పండుగను అన్ని వర్గాల ప్రజలంతా రాఖీ పౌర్ణమి వేడుకలను సాంప్రదాయకంగా జరుపుకుంటున్నారు. సోదరికి కట్టిన రక్షా బంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రక్షా బంధనం ద్వారా వారికి భరోసా ఇవ్వడం అనేది తెలియజేశారు. ఇంతటి విశిష్టతమైన రాఖీ పండుగ రోజున అందరి ఇళ్లల్లో ఆడపడుచుల చిరునవ్వులు ఇందిస్తూ అనురాగాలను పంచుకుంటూ శ్రావణమాస ఉత్సవాలల్లో జరిగే ఈ పండుగ వేడుకల్లో సోదరులు బాగుండాలని,వారు అభివృద్ధి సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ సోదరీమణులు కట్టే రక్షా బంధనంతో వారి ఇళ్లల్లో ఆనందోత్సవాలతో వెల్లువిరిసాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అన్నకు కట్టే రాఖీల కోసం చెల్లెళ్లు పట్టణంలోని ప్రదాన రహదారుల్లో ఉండే అంగళ్ల దగ్గర రాఖీలో ఎగబడ్డారు.

## రైతులకు విక్రయించిన వాటికి బిల్లులు ఇవ్వాలి

కోడుమూరు,ఆగష్టు 19, ప్రభాతవార్త :

కోడుమూరు మండలంలోని ఉన్న పెస్టిసైడ్స్,సీడ్స్ ,ఎరువుల దుఖాణాలల్లో రైతులకు విక్రయించే సరుకులకు తప్పని సరిగా బిల్లులు ఇవ్వాలని, అంతే గాక ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్‌లో సరుకుల క్రయ విక్రయాలను పొందు పర్చి ఉండాలని మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ సూచించారు. అంతే గాక ఆ సరుకులకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు అమ్మకాలు చేయాలని, ఎవరైన రైతులను మోసగించే ప్రయత్నాలు చేసినా వారికి అధిక ధరలకు విక్రయించినా వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సోమవారం స్థానిక అగ్రో లైఫ్ సైన్స్ దుఖాణంను ఆయన పరిశీలించారు. వారికి ప్రభుత్వం ఆదేశించిన సూచనలను వారికి తెలియజేశారు. క్రిమీ సంహారక మందుల విక్రయాలల్లో రైతులకు ఎవరైన డేట్ అయిపోయిన వాటిని విక్రయించరాదని హెచ్చరించారు. ప్రస్తుత సీజన్‌లో మండలంలో రైతులు సాగు చేసుకున్న పంటలకు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందుల వాడకాలని వినియోగించుకోవాలని చెప్పారు. పంటలకు తగు మోతాదు మేరకే పురుగుల మందులను వాడాలని సూచించారు.

# పేద ప్రజలకు మెరుగైన సేవలు చేయడమే నా లక్ష్యం

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అత్యాధునిక వైద్య పరికరాలతో నాలుగు ఎక్స్ రే మిషన్లు ప్రారంభించడం ద్వారా రేడియోలజీ విభాగానికి మరియు పెషెంట్లకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని దీని ద్వారా కొంత మేర రేడియోలజీ విభాగానికి లోడు తగ్గుతుంది. ఒకేచోట ఇన్వెస్టిగేషన్ ఉండడం వల్ల పేషెంట్లకు చికిత్స అందించడంలో తోడ్పాటు ఆవుతుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆసుపత్రిలో ఇప్పటి వరకు 9 ఎక్స్ రే ప్లాంట్‌లు ఉన్నాయి. సోమవారం నాలుగు ఎక్స్ రే ప్లాంట్‌లు ప్రారంభించడం ద్వారా త్వరగా ఎక్స్ రే తీయడానికి వీలుంటుందని తెలిపారు. గతంలో ఆసుపత్రిలో కరెంటు సమస్యలు వున్న నేపధ్యంలో వీటికి కూడ కరెంటు సమస్యలు లేకుండా డయాగ్నస్టిక్ బ్లాక్‌కి ఎటువంటి పవర్ ప్రాబ్లం లేకుండా అండర్ గ్రౌండ్ కేబులు ఏర్పాటు చేయడం జరిగిందని దీని ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని తెలిపారు. కార్య క్రమానికి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, రేడియాలజి హెచ్ఓడి డా.రాధరాణి, ప్రొఫెసర్ డా.పద్మలత, డా.హరినాథ్, ఎఆర్ఎంఓ డా.వెంకట రమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ డా.శివబాల నగాంజన్, డా.సునీల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 21న భారత్ బంద్‌కు సహకరించాలి

**– పిలుపునిచ్చిన మాలమహానాడు జిల్లా నాయకులు హెబ్బటం వన్నూరప్ప**

**ఆలూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త :** ఆగస్టు 1వ తేదీన ఎస్‌సి వర్గీకరణ అంశంపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఈ నెల 21న భారత్ బంద్ చేపట్టబోయే కార్యక్రమానికి నియోజకవర్గంలోని మాలమహానాడు నాయకులు సహకరించాలని మాలమహానాడు జిల్లా నాయకులు హెబ్బటం వన్నూరప్ప పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు ఈ నెల 21న ఆలూరు పట్టణంలో భారత్ బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలూరు నియోజకవర్గంలోని మాలమహానాడు నాయకులు,ఉద్యోగులు,వ్యాపారులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పాల్గొనాలని మాలమహానాడు నాయకులు లింగంపల్లి మల్లికార్జున,పెద్దగోనెహాల్ వెంకటరాముడు,పెద్దహ్యాట వీరభద్ర,హొళగుంద చిదానంద తదితరులు పిలుపునిచ్చారు.

## అత్యాచార నింధితులను కఠినంగా శిక్షించాలి

**హొళగుంద,ఆగష్టు 19,ప్రభాతవార్త :** కోల్‌కతాలోని మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌గా పనిచేస్తున్న మహిళా డాక్టర్‌ని అత్యంత కిరాతకంగా అత్యాచారం,హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ఎస్‌డిపిఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు కె అబ్దుల్ రెహమాన్,వార్డు సభ్యులు హమీద్,అసెంబ్లీ కమిటీ సభ్యులు హరూన్,భాష,చికెన్ బక్షి,సలాం,సైఫుల్లాలు డిమాండ్ చేశారు. సోమవారం హొళగుందలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళా డాక్టర్‌ని అత్యాచారం చేసి హత్య చేయడం చాలా భాదాకరమన్నారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండ పోయిందన్నారు. కేంద్రప్రభుత్వం మహిళల రక్షణ కొరకు ఒక ప్రత్యేకమైన చట్టాన్ని రూపొందించాలన్నారు. అలాగే హత్యాచారానికి పాల్పడిన నింధితులను కఠినంగా శిక్షించాలన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కరించండి

**పెద్దకడుబూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన పెద్దకడుబూరులో బస్టాండ్ నుండి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి డ్రైనేజీలపై కట్టిన అక్రమ కట్టడాలను తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని టిడిపి ఎస్.ఎస్.ఎల్ జిల్లా కార్యదర్శి బొగ్గుల భాష,రాజు,నరసన్నలు సోమవారం డిప్యూటీ తహశీల్దార్ మహేష్‌కు వినతిపత్రం అందచేశారు. ప్రధాన రహదారి ఇరుకుగా ఉన్నందున ఆవైపు ఎమ్మిగనూరు,కంబలదిన్నె, జాలవాడి,దొడ్డి మేకల,బనవాసి తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోగులు జిల్లా పరిషత్ పాఠశాలకు,బిసి హాస్టల్ వెళ్లే విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని వాహనాలు ఈ రోడ్డుపైనే వెళుతుండడం పెద్దకడుబూరులోకి వచ్చే వాహనాలు కూడా ఇదే రోడ్డుపై రావడంతో వాహనాల రద్దీ పెరిగి పలుమార్లు ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. మరీ ముఖ్యంగా ఈ నెలలో ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయానికి వెళ్లే భక్తుల వాహనాలు కూడా ఇదే రహదారిపై వెళుతుండడంతో సమస్య తీవ్రమైందని ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీల మీద కట్టిన అక్రమ కట్టడాలు తొలగించి రోడ్డును వెడల్పు చేయాలని వారు కోరారు.

## ఆకస్మిక తనిఖీ

**వెల్దుర్తి,ఆగస్టు19,ప్రభాతవార్త :** వెల్దుర్తి మేజర్‌గ్రామపంచాయతీని సోమవారం ఇఓ(పిఆర్ అండ్ ఆర్డీ) నరసింహులు ఆకస్మిక తనిఖీ చేశారు.రికార్డులు పరిశీలించారు.పంచాయతీ కార్యదర్శి,సిబ్బందితో ఆయన మాట్లాడారు.గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.డ్రైనేజి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు.నిర్లక్ష్య ం వహించరాదన్నారు.మురికినీరు నిల్వఉండకుండా ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేయించాలన్నారు.త్రాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి

**– మొలగవల్లి ఎం కొట్టాల సర్పంచ్‌లు మోహన్‌రాజు,డాక్టర్ రాజశేఖర్**

**ఆలూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త**


మండల పరిధిలోని మొలగవల్లి–మొలగవల్లి కొట్టాల మీదుగా హొసూరు,పత్తికొండకు వెళ్లే దారిలో ఉన్న బ్రిడ్జిలను తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు,మొలగవల్లి,ఎం కొట్టాల సర్పంచ్‌లు మోహన్‌రాజు,డాక్టర్ రాజశేఖర్‌లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలు బళ్లారి నుండి పత్తికొండ,కర్నూలు వెళ్లాల్సిన ప్రజలందరు కూడా ఆలూరు,మొలగవల్లి, మొలగవల్లి కొట్టాల మీదుగా హొసూరు,పత్తికొండకు వెళ్లి కర్నూలుకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. రోడ్డు సక్రమంగా ఉన్నప్పటికి కూడా అధిక వర్షాలు కురవడంతో పెద్దవంక,నివురుల్ల వంక కూడా ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేస్తూ దాదాపు 3గంటల సేపు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనేకమంది ప్రజలు,కూలీ పని చేసే వారు చిన్నపిల్లలను వదిలి సమయానికి వారి ఇంటికి చేరుకోలేకపోతునా న్నరని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ వంకలను బ్రిడ్జిలుగా నిర్మించి ప్రజలకు ఉపయోగపడే విధంగా నిర్మించాలని,అలాగే పెద్దహోతూరు గ్రామంలో వర్షం పడినప్పటికీ మొలగవల్లికి నీరు చేరుకుని ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కావున ఈ కాలువలకు వెంటనే బ్రిడ్జిని నిర్మించి నీరు కిందకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## 17వ విడత సామాజిక తనిఖీపై ప్రజావేదిక

**వెల్దుర్తి,ఆగస్టు19,ప్రభాతవార్త**

మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 1.4.2023 నుంచి31.3.2024 వరకు గ్రామాల్లో జరిగిన పనులపై 17వ విడత సామాజిక తనిఖీలకు సంబంధించి ఈనెల20న స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో బహిరంగ విచారణ ఉంటుందని ఎంపిడిఓ శివమల్లేశ్వరప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామపంచాయతీలలో 7.8.2024 నుంచి 19.8.2024 వరకు సామాజిక తనిఖీ బృందం తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించారన్నారు.ఈ సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజాప్రతినిధులతో బహిరంగ విచారణ (ప్రజావేదిక) నిర్వహించబడునన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## హొసూరు తెదేపా నేత హత్యపై మంత్రులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి



**వెల్దుర్తి,ఆగస్టు19,ప్రభాతవార్త :** పత్తికొండ మండలం హొసూరు తెదేపా నేత శ్రీనివాసులును తెదేపా వారే హత్య చేశారని పోలీస్ అధికారులు తేల్చిన విషయంపై సోమవారం కర్నూలులోని తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డితోకలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కంగాటిశ్రీదేవి మాట్లాడుతూ వైసిపిపై నిందలు మానుకొని అభివృద్ధిపనులు చేస్తూ ముందుకు సాగాలని మంత్రి లోకేష్‌కు సూచించారు.మంత్రి లోకేష్ హొసూరులో తెదేపా నేత హత్య జరిగిన సమయంలో తెలుసుకోకుండా వైకాపా వారే చంపారని ట్వీట్ చేశారని ఇప్పుడు ఎవరు హత్య చేశారో తెలిసిపోయింది కదా అన్నారు.రాష్ట్రంలో వైకాపా నాయకులు,కార్యకర్తలపై జరుగుతున్న దాడులు,హత్యలను ఇకనైనా ఆపాలని తెలిపారు.రాష్ట్ర హోంమంత్రి అనిత సైతం వాస్తవాలు తెలుసుకొని ప్రజలకు తెలియజేయాలన్నారు.తెదేపా నేత హత్యపై రాష్ట్రమంత్రులు వైకాపాపై నిందలు వేయడం మాని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి యస్.ఐగా మల్లికార్జున



**క్రిష్ణగిరి,ఆగస్టు19,ప్రభాతవార్త :**

క్రిష్ణగిరి యస్.ఐగా మల్లికార్జున సోమవారం రోజు భాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు.గ్రామాల్లో ఏ చిన్నపాటి సంఘటనలు తలెత్తిన,ఘర్షణలు,కొట్లాటలు జరిగిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మట్కా,పేకాట వంటి కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఫాక్షన్ గ్రామాలపై ప్రత్యే క నిఘా ఉంచుతామన్నారు.

## జూనియర్ డాక్టర్‌ని అత్యాచారం చేసి చంపేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలి

**– నిరసనగా గడివేములలో శాంతియుత ర్యాలీ**

**గడివేముల, ఆగస్టు19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారంనాడు శాంతి యుత ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎం.ఇమ్మానియేల్ మాట్లాడుతూ కలకత్తాలో జూనియర్‌డాక్టర్‌ని అత్యాచారం చేసి చంపేసిన నిందితుల్ని కఠినంగా శిక్షించాలని కోరారు. మహిళలకు భద్రత పెంచాలని, మహిళల కోసం ఇంకా మెరుగైన చట్టాలని తీసుకురావాలన్నారు. ఈ శాంతియుత ర్యాలీలో ఆర్ఎంపీ యూనియన్ డాక్టర్లు అనంత్, కృష్ణయ్య, శ్రీధర్, ఉస్మాన్‌వలి, వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల అనుబంధమే రక్షాబంధం

**పాములపాడు, ఆగష్టు 19, ప్రభాతవార్త:** అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతీకనే రక్షాబంధంగా జరుపుకుంటారు. రాఖీ పౌర్ణమి సందర ్భంగా సోమవారం మండలంలోని రక్షాబంధన్ ఘనంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి సోదరి సోదరిమణులు వారి ఆత్మీయ సోదరులకు రాఖీ కట్టి తమ ఆత్మీయ బంధాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని అన్నిగ్రామాల్లో రక్షాబంధన్‌ను చిన్నారులు సైతం సాంప్రదాయబద్ధంగా రాఖీ కట్టి అడపడుచులందరు వారి సోదరుల దీవెనలు పొందారు. మండలంలోని వేంపెంట గ్రామంలో ప్రియ అనే చిన్నారి వారి సోదరుడైన పూజిత్‌కు రాఖీ కట్టిన చిత్రం ఆకట్టుకుంది.

## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

**గడివేముల, ఆగస్టు19, ప్రభాతవార్త;** గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు అంగరంగ వైభవంగా పాఠశాల కరస్పాండెంట్ యం.రామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి, రక్షాబంధన్, రాఖీగా పిలవడే ఈ పండగ సోదర సోదరీమణులు అత్యంత పవిత్రంగా వారి బంధం పటిష్టంగా ఉండాలని జరుపుకునే పండగ అని చెప్పారు. సోదర సోదరీమణులు ఒకరికొకరు అండగా ఉంటామని భరోసానిచ్చే పండగ అని, సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి ఎప్పుడూ అన్న తనకు రక్షగా, తాను అన్నకు అండగా ఉండాలని కోరుకుంటుందన్నారు. సోదరి కట్టిన రక్షాబంధాన్ని స్వీకరించిన అన్న తాను ఎప్పుడూ చెల్లెలికి రక్షగా ఉంటానని రక్షాబంధనం ద్వారా తెలియజేస్తారని, ఇంతటి విశిష్టమైన రాఖీ పండగను మా పాఠవాలలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని హెచ్ఎం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ యం.బి.ఎస్.రాఘవేంద్రరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**గడివేముల, ఆగస్టు19, ప్రభాతవార్త;** మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని, విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని గడివేముల ఎస్ఐ సి.ఇసి.నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం నాడు మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశమై మాట్లాడారు. విద్యార్థులకు డ్రగ్స్ వాడితే కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, సేవిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. అలాగే మొబైల్ ఫోన్ల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెలుగోడులో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

**వెలుగోడు, ఆగష్టు 19, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలో సోమవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత ్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వెలుగోడు ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు రహిమాన్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఫోటోగ్రఫీ అనేది ప్రతి ఫోటోగ్రాఫర్‌లో ఉండే ప్రత్యేకల అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఫోటో గ్రాఫర్లు రామలింగం, శేఖర్, మురళీ, లింగస్వామి, రసూల్, లక్ష్మీనారాయణ, కృష్ణ, లింగస్వామి, ఉశేన్, తిరుపాలు, శశి తదితరులు పాల్గొన్నారు.


## పండ్లతోటల పెంపకంతో లాభాలు

**పాములపాడు, ఆగష్టు 19, ప్రభాతవార్త:** పండ్లతోటల పెంపకంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఉపాధి ఏపీఓ విమలమ్మ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ అవరణలో రైతులకు మొక్కలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామి పథకం కింద పండ్ల తోటల పెంపకంలో భాగంగా మండలంలోని 11 గ్రామాలకు చెందిన 22 మంది రైతులకు 1840 మొక్కలను పంపిణి చేసినట్లు ఆమె వెల్లడించారు. రైతులు పండ్లతోటల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**ఆదోనిటౌన్, ఆగస్టు19, ప్రభాతవార్త;** ఆదోని డివిజన్‌లోని ఫోటోగ్రాఫర్లు చేసే సేవలను గుర్తించి వారికి దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించి మెమోంటోలను బహూకరించినట్లు లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డాక్టర్ గోపీనాథ్, ప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక లయన్స్ క్లబ్‌లో ఆదోని లయన్స్ క్లబ్, అవోపా, వామ్ ఆధ్వర్యంలో ఆదోని డివిజన్‌లోని ఫోటోగ్రఫీ అసోసియేషన్ వారికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటో గ్రఫీలో వచ్చిన మార్పుల గురించి వివరించారు. ఫోటోగ్రఫీని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారందరీ సేవలు మరువలేనివన్నారు. ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. సన్మానం పొందిన వారిలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ మహర్షి మహేష్ , చీఫ్ సలహాదారులు రమేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్, అవోపా, వామ్ సభ్యులు శ్రీనాథ్‌గుప్తా, వనపరాజు, డైమండ్ రఘు, వెంకటేశ్వర్లు శెట్టి తదితరులు పాల్గొన్ననరు.

## నందివర్గం ఎస్ఐగా బిటి వెంకటసుబ్బయ్య బాధ్యతల స్వీకరణ



**బనగానపల్లెరూరల్, ఆగస్టు19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా బి.టి.వెంకటసుబ్బయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గడివేముల ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బిటి వెంకటసుబ్బయ య్ బదిలీల్లో భాగంగా నందివర్గం ఎస్ఐగా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్‌సేటషన్ పరిధిలో పేకాట, మట్కా, నాటుసారా వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే గ్రామాల్లో ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగిస్తే అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## వరద భాదితులను ఆదుకోవాలి

**దేవనకొండ,ఆగష్టు 19,ప్రభాతవార్త :** కేరళలోని వయనాడులో సంభవించిన వరద భీభత్సం నేపథ్యంలో భారీగా ఆస్తి,ప్రాణ నష్టం జరిగిందని దీంతో వయనాడు వరద భాదితులను మానవత్వంతో ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం దేవనకొండ మండల కమిటీ ఆద్వర్యంలో సోమవారం దేవనకొండలో విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వీరశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి భీభత్సంలో చాలామంది సర్వస్వం కోల్పోయారని వారిని ఆదుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా విరాళాలు సేకరించిన రూ.11957లను రాష్ట్ర సిపిఎం పార్టీ పీపుల్స్ రిలీఫ్ ఫండ్‌కు జమ చేస్తామని తద్వారా రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన విరాళాల ద్వారా వరద భాదితులను ఆదుకునేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు యూసుఫ్ భాషా,అశోక్,మహబూబ్ భాషా,సూరి,సీనియర్ నాయకులు బజారి,లక్ష్మిరెడ్డి,వై పెద్దయ్యనాయుడు,సుంకన్న తదితరులున్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**పత్తికొండ,ఆగష్టు 19,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ సెక్రటరీ కృష్ణయ్య,తాలుక,నియోజకవర్గ అధ్యక్ష,కార్యదర్శులు నెట్టికంటయ్య,రంగన్న,గౌరవ అధ్యక్షులు మాదన్నలు డిమాండ్ చేశారు. సోమవారం పత్తికొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య ఉద్యోగులు,కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు తక్షణమే పెండింగ్ వేతనాలు వారి ఖాతాలో జమచేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఉద్యోగ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు దేవయ్య,ఎంజి ఆనంద్ కుమార్,శశికళ, నరేష్,లక్ష్మి,సుంకులమ్మ,విశాల తదితరులు పాల్గొన్నారు.

## ప్రిలిమ్స్ అభ్యర్థుల కోరిక నెరవేర్చండి

**–కొత్తూరు సత్యం**

**కర్నూలు విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్త:** ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన అభ్యర్థులు 1:100 నిష్పత్తి చొప్పున ఎంపిక చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్తా డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియా పాయింట్ వద్ద పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రూప్–1 ప్రిలిమ్స్ అభ్యర్థుల తరుపున కీలక డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రిలిమ్స్ క్వాలిఫై అయిన అభ్యర్థులు 1:100 చొప్పున ఎంపిక చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభ్యర్థుల కోరిక నెరవేర్చాలని కోరారు. గ్రూప్–2, గ్రూప్–1 పరీక్షలకు మధ్య సమయం తక్కువగా ఉండడం కేవలం మూడు వారాల వ్యవధిలోనే రెండు పరీక్షలు నిర్వహించడం గ్రూప్–1 సిలబస్‌ను రివిజన్ చేయకపోవడం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్‌లోనే ప్రిలిమ్స్ పరీక్షలు పెట్టడం వంటి కారణాలతో అభ్యర్థులు నష్టపోతారని ఆయన తెలిపారు. గ్రూప్–2 డిఈఓ పోస్టుల ఎంపికలో 1:100 విధానాన్ని అమలు చేశారని ఆయన తెలిపారు. గ్రూప్–1 మెయిన్స్‌కు సైతం 1:100 నిష్పత్తిని పరిగణలోకి తీసుకోవాలని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని అభ్యర్థుల కోరికను నెరవేర్చాలని మరోసారి ఆయన కోరారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**తుగ్గలి,ఆగస్టు 19,ప్రభాతవార్త :** రబీలో పంటనష్టపోయిన రైతులందరికి నష్ట పరిహారం వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి వి కొండారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్ నాగరాజుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది రబీ పంటకు కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించిందని కానీ రబీకి సంబంధించిన నష్ట పరిహారం మాత్రం రైతుల ఖాతాల్లో జమ చేయలేదని,రైతులకు పెట్టుబడి సహాయం కింద ఇస్తామన్న రూ.20వేలు రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రభుత్వం 2023–24కు సంబంధించిన ఇన్సూరెన్స్ ఇవ్వాలని,మండలంలోని హంద్రీనీవా చెరువులను నీటితో నింపి రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు,సిసి ఈశ్వరప్పతో పాటు రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆలూరులోనే కొనసాగించాలని ధర్నా

**ఆలూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త**

గిరిజన గురుకుల బాలికల పాఠశాల వేరే ప్రాంతానికి మార్చే ఆదేశాలను వెనక్కి తీసుకుని గిరిజన గురుకుల బాలికల పాఠశాలను ఆలూరులోనే కొనసాగించాలని సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మండల ఉపాధ్యక్షుడు గోవర్థన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానుద్దేశించి డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైన,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి గిరిమూర్తిలు మాట్లాడుతూ ఆలూరు మండల కేంద్రంలో ఉన్న ఏపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అనేది మారుమూల ప్రాంతాలలో ఉన్న గిరిజన ప్రజల యొక్క పిల్లల సంక్షేమం కోసం,గిరిజన విద్యార్థులకు విద్యను అందించడం ద్వారా వారిని అభివృద్ధి చేయడానికి మరియు వారికి విలువలు మరియు సమాజంలో వారి ప్రాముఖ్యతను పెంచడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2016లో మండల కేంద్రంలో ఉన్న బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల భవనంలోని కొన్ని గదులలో బాలికల గిరిజన గురుకుల పాఠశాలకు సొంత స్థలం లేకపోవడంతో తాత్కలికంగా ప్రారంభించారన్నారు. ఇందులో ప్రస్తుతం నెరణికి తాండ,అరికెర తాండ,కొత్తపేట గ్రామాల మరియు ఇతర గ్రామాల విద్యార్థులు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు 297మంది విద్యనభ్యసిస్తున్నారన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించడంతో ట్రిబుల్ ఐటి సీట్లు కూడా పొందారన్నారు. ఏసియా వరల్డ్ బుక్ ఆఫ్ 32రికార్డులు సాధించారని మంచి ప్రతిభ కలిగిన విద్యార్థులన్నారు. అయితే ప్రస్తుతం బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు బాలికల గిరిజన గురుకుల పాఠశాల ఈ రెండు పాఠశాలలు ఒకే కాంపౌండ్‌లో ఉండడం సమస్యగా మారిందన్నారు. బాలికల గిరిజన గురుకుల పాఠశాల వేరే ప్రాంతానికి మార్చాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. పాఠశాలను వేరే చోటుకి మార్చకూడదని విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నారన్నారు. గిరిజన గురుకుల పాఠశాలను ఆలూరులోని కొనసాగించాలని అలాగే స్థలం కేటాయించి భవనాలు నిర్మించాలన్నారు. అనంతరం తహశీల్దార్ గోవిందసింగ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ శంకర్ నాయక్,వైస్ చైర్మన్ లెక్కె నాయక్,తల్లిదండ్రులు అమరేష్ నాయక్,రాజేష్ నాయక్,కృష్ణ నాయక్,లక్ష్మీభాయి,గుణభాయి,జ్యోతి భాయి,ఎస్ఎఫ్ఐ నాయకులు జగదీష్,వన్నూర్‌వలి,రాజశేఖర్,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసిన వారిని శిక్షించాలి

**నందికొట్కూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త:**

కలకత్తాలోని ఆర్.జీ.ఆర్ ఆస్పత్రిలో ట్రైనింగ్ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నందికొట్కూరు బార్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి కోర్టు బయట నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.వెంకటరాముడు మాట్లాడుతు దేశంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు ఎక్కువ అయ్యాయని అటువంటి నేరాలకు పాల్పడిన వ్యక్తులపై త్వరితగతిన విచారణ జరిపి కఠినమైన శిక్షలు అమలు పరచాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం సరిఅయిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నజీర్ అహ్మద్, సురేష్, బాస్కర్, యుగంధర్, శ్రీనువాసులు, సత్యనారాయణగుప్త, కొంగర వేంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తి చేసి సాగునీరు ఇవ్వాలి

**దేవనకొండ,ఆగష్టు 19,ప్రభాతవార్త**

మండలంలో పెండింగ్‌లో ఉన్న హంద్రీనీవా కాలువ పనులు వెంటనే పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సాగునీరు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,రైతు సంఘం నాయకులు శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో మండలంలోని హంద్రీనీవా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అలాగే ప్రభుత్వం నిర్దేశించుకున్న మేరకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. రైతుసంఘం మండల కార్యదర్శి సూరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ హంద్రీనీవా పనులు ఏళ్ల తరబడి పెండింగ్‌లో కొనసాగుతున్నాయన్నారు. మండలంలో వర్షాభావ పరిస్థితులు వచ్చినప్పుడల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని పదేపదే ప్రభుత్వం,అధికారుల దృష్టికి తెచ్చినా స్పందించకపోవడం భాదాకరమన్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం మండలానికి 46వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని ధాంబికలు పలుకుతున్నారని ఆచరణలో మాత్రం మొక్కుబడిగా సాగునీటి సౌకర్యం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల బాధలు గ్రహించి కప్పట్రాళ్ల దగ్గర మరియు పాలకుర్తి, తెర్నేకల్,కరివేముల గ్రామాల మధ్య ఉన్నటువంటి కాల్వ పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఏడాది అధికారుల నిర్లక్ష్యంతో సాగునీటి విడుదల ఆలస్యం అయ్యిందని దానికి ఫలితంగా రైతులు కష్టాలు అనుభవిస్తున్నారన్నారు. అధికారులు వెంటనే స్పందించి పెండింగ్ పనులు,నీటి విడుదల స్థాయి పెంపు, రిజర్వాయర్ సామర్థ్యం పెంపు చేపట్టాలని కోరారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్,వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్‌భాషా,బజారి,మండల కార్యదర్శి మహబూబ్ భాషా,రైతు సంఘం నాయకులు లక్ష్మిరెడ్డి,సుంకన్న,జయరాముడు, మహేంద్ర, రాముడు,జయన్నతో పాటు పాటు రైతులు పాల్గొన్నారు.

## మమతా బెనర్జీ రాజీనామా చేయాలి

**–ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐడిడబ్ల్యుఏ**

**కర్నూలు విద్య, ఆగష్టు 19, ప్రభాతవార్త:** కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారానికి బాధ్యత వహిస్తు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని ఐద్వా సీనియర్ నాయకురాలు నిర్మలమ్మ, జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నాయకులు భార్గవ్, అఖీల్‌లు డిమాండ్ చేశారు. సోమవారం కెవిఆర్ కళాశాల నుండి రాజ్‌విహార్ సర్కిల్‌మీదుగా ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ కలకత్తాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం మానవజాతి సిగ్గు పడాల్సిన సంఘటన అన్నారు. అత్యాచారం చేసిన నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తు దేశం మొత్తం ఆందోళన జరుగుతుంటే మమతా బెనర్జీ వ్యవహారం నిందితులకు సహకరించేలా ఉందన్నారు. ఒకపక్క మహిళల కోసం నేను సైతం అంటూ ఆందోళన చేస్తు మరోవైపు ఆందోళన చేస్తున్న వారిపై రౌడీముకలతో దాడి చేయించడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. అత్యాచారం చేసిన మానవ మృగాలను వెంటనే పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి సాయి, ఐద్వా నాయకురాలు మాలన్, వేణమ్మ, ఎస్ఎఫ్ఐ నాయకులు అమర్, అర్యన్, మనోహర్, హర్ష, యోగి తదితరులు పాల్గొన్నారు.

## ఇస్వి గ్రామంలో టీచర్ల కొరత

**ఆదోని,ఆగష్టు 19,ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో ఎంపియుపి స్కూల్ నందు టీచర్ల కొరత ఉందని బిజెపీ నాయకులు పీరా, గ్రామ నాయకుడు తాయప్ప,టిడిపి నాయకుడు పవన్‌కుమార్‌లు అన్నారు. సోమవారం టీచర్ల కొరత ఉందని విద్యార్థులకు విద్యాభోదన చేయడానికి ఇబ్బందికరంగా ఉందని పాఠశాల టీచర్లు విద్యాకమిటీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే గ్రామ నాయకులతో కలిసి ఎంఈఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎంపియుపి స్కూల్ నందు సుమారు 281మంది విద్యార్థులు ఉన్నారని అయితే ఐదు మంది టీచర్లు మాత్రమే ఉన్నందున 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు భోదించేందుకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్,హిందీ,సోషల్ టీచర్లు లేరని ఎంఈఓకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ వీరేష్,బిజెపి నాయకుడు భీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై దాడులను అరికట్టాలి

**ఆదోని,ఆగష్టు 19,ప్రభాతవార్త :**

మహిళలపై దాడులను అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మహిళా నాయకురాలు కవిత,శిరీష, హసీనాభానులు అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిఎస్పీ సోమన్న,ట్రైనీ డిఎస్పీ ధీరజ్,ఇంచార్ జ సబ్ కలెక్టర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్‌లకు రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకురాలు హసీనా భాను మాట్లాడుతూ దేశం,రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని,మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకమైన చట్టాలు తీసుకొచ్చి దేశంలో రాష్ట్రంలో జరుగుతున్నటువంటి మహిళలపై దాడులను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు గౌస్,శశిధర్ పాల్గొన్నారు.

# అహోభద్ర.. శ్రీ వీరభద్ర..!

**- అంగరంగ వైభవంగా శ్రీ వీరభద్రేశ్వర స్వామి నందికోలు ఉత్సవం**

**ఆలూరు/హొళగుంద,ఆగస్టు 19,ప్రభాతవార్త**

హొళగుంద మండల పరిధిలోని పెద్దహ్యేట గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రేశ్వర స్వామి నందికోలు ఉత్సవం సోమవారం అశేష భక్తజనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు,వేదపండితులు రాచయ్యస్వామి,పంపయ్య స్వాముల ఆద్వర్యంలో ఆదివారం సాయంత్రం నుండే శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయం నందు స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హొళగుంద మండల పరిధిలోని వందవాగిలి,ఎల్లార్తి,నెరణికి,హొళగుంద,హెబ్బటం,చిన్నహ్యేట,బిజి హళ్లి తదితర చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆదివారం రాత్రంతా భక్తిశ్రద్దలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రావణమాసం మూడవ సోమవారం ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సోమవారం తెల్లవారుజామున శ్రీ వీరభద్రేశ్వర స్వామి వేషాధారణతో గ్రామ పురవీధుల గుండా ఊరి చివరి వద్దనున్న బావి వద్ద గంగమాత పూజ నిర్వహించి అక్కడ నుండి మేళతాళాలతో శ్రీ వీరభద్రేశ్వర స్వామి(కాశయ్య) వేషాధారణతో అభోభద్ర..శ్రీ వీరభద్ర..అంటూ వీరభద్రేశ్వర స్వామి ప్రవచనాలు చెబుతూ భక్తులకు శాస్త్రాలు గుచ్చుతూ తదితర కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామి వారికి ఆలయంలో రుద్రాభిషేకం పూజలు నిర్వహించి స్వామి వారికి నైవేద్యం సమర్పించి భక్తులు తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. గ్రామపెద్దలు మాట్లాడుతూ గత 20ఏళ్ల నుండి గ్రామంలో ఈ కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్దలతో,రమణీయంగా జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది రైతన్నలు తమ పొలాల్లో వేసుకున్న పాడిపంటలు సంవృద్దిగా పండి సకాలంలో వర్షాలు కురవాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తిలకించడానికి ఆంధ్రా భక్తులే



కాకుండ కర్ణాటకలోని శిరుగుప్ప,బళ్లారి,రాయచూర్ తదితర గ్రామాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.





# కొట్టాలచెరువులో నెలకొన్న స్థలవివాదాని సమరస్యంగా పరిష్కరిస్తాం

**: ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక**

**: తహశీల్దార్ కార్యాలయంను ముట్టడించిన గిరిజనులు**

**ఆత్మకూరు,ఆగష్టు19,ప్రభాతవార్త:**

గిరిజన విద్యాభివృద్ది కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన రూ.2.5కోట్లతో ఎస్టీ హస్టల్ నిర్మించేందుకు నిధులు మంజూరు అయిన్నప్పటికి ప్రభుత్వ స్థలంను అక్రమంగా ఆక్రమించుకున్న వివాదం తారా స్థాయికి చేరిందని చెప్పవచ్చు. స్థల ఆక్రమణలు తొలగించాలంటూ సోమవారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గిరిజన మహిళలు పెద్దఎత్తున్న తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే రెవెన్యూశాఖ అధికారులు స్పందించి ఆక్రమిత స్థలాని స్వాదీనం చేసుకోని మా పిల్లల భవిష్యత్‌కు విద్యా బాటలు వేయాలని అన్నారు. ఈ సమస్యను తహశీల్దార్ రత్నరాధిక దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయాని రెవెన్యూ డివిజన్, జిల్లా రెవెన్యూశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కర మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తహశీల్దార్ మాట్లాడుతూ కొట్టాలచెరువు గ్రామంలో 43సెంట్లలో ప్రభుత్వ స్థలం ఉంటే అందులో 14సెంట్ల స్థలాని అదే గ్రామానికి చెందిన తులసిబాయి అనే మహిళ అక్రమించి ఇళ్ళుఏర్పాటు చేసుకున్న విషయం మా దృష్టికి వచ్చిందని అన్నారు. ఎస్టీ హస్టల్ నిర్మాణానికి స్థలంను అప్పగించాలని గ్రామస్తులు కోరుతున్నారని అన్నారు. గతంలో రెవెన్యూశాఖ అధికారులు 14సెంట్ల స్థలం నాదంటు వాదిస్తున్న తులసిబాయి పట్టా ఎవరు ఇచ్చారు అనే విషయంపై రెవెన్యూ రికార్డులు పరిశీలన చేస్తామని వివరించారు. బోగస్ పట్టా అవుతే వెంటనే ఆ స్థలంను స్వాదీనం చేసుకోని గిరిజనుల విద్యాభివృద్ది కోసం ఎస్టీ హస్టల్ భవన నిర్మాణానికి స్థలం ఇచ్చే విదంగా జిల్లా ఉన్నతాధికారులతో పరిష్కరించే విదంగా ముందుకు వెళ్తామని అన్నారు.



# ఉద్యోగుల బదలీకి ఏపి సర్కారు గ్రీన్ సిగ్నల్

**నంద్యాల, అగస్టు 19,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్రంలో ఉన్న ఉద్యోగుల బదలీలకు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అగస్టు 19 సోమవారము నుండి ఈ నెల 31వ తేది వరకు బదలీలపై నిషేదముప్రభుత్వం ఎత్తి వేసింది. పురపాలక రెవెన్యు పంచాయితీరాజ్ గనులు పౌర సరఫరాలు ఇంజనీరింగుఎ ఉద్యోగులు అటవీ రవాణా దేవదాయా శాఖ పరిశ్రమలు వాణిజ్య పన్నులు, విద్యుత్ స్టాంపుల రిజిస్టేషన్ శాఖల్లో బదలీలకు ప్రభత్వం అనుమతి ఇచ్చింది. ఎక్సైజ్ శాఖలో సెప్టెంబరు5 నుండి సెప్టెంబర్ 15వ తేది వరకు బదలటీలకు అనుమతి మంజూరు చేసింది. ఉపాద్యాయ వైద్యఅరోగ్య సిబ్బందికి బదలీలకు దూరం పెట్టారు.ఉద్యోగుల సాదారన బదిలీల షెడ్యూల మరియు మార్గదర్శకాలతో ఉత్తర్వుఉ జివో యంయస్ నెంబరు 75 డేటా 17,8-2024న విడుదుల చేసింది. పాత 13జిల్లా ప్రాతిపదికన బదిలీలే జరుగుతాయని జివో పేర్కొంది. జూలై 31నాటికి ఒకే స్టేషన్ గ్రామం పట్టణం నగరములో గరిష్టం ఐదేల్లు అయితే తప్పని సరి బదలీ మిగతా అందరూ జిరో సర్వీసుపై రిక్వేస్ట్ బదిలీకి అర్హులని అదేశాలు జారీ చేసింది. ఉద్యోగ సంఘాల నేతలకు బదిలీ ఒకే స్థానములో తొమ్మిదిదేళ్ల వరకు మినహాయింపు ఇచ్చింది.19-8-2024 నుండి 31-8-2024 వరకు బదిలీలపై నిషేదము ఎత్తి వేసింది. 1-9-2024 నుంచి మరళా బదిలీలపై నిషేదము విదించనుంది. ఈ బదిలీలు గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు వర్థింప చేస్తు జివోను విడుదల చేసింది.

# అక్క,చెల్లెమ్మలకు అండగా నిలవాలి

**ఆదోని,ఆగస్టు 19,ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని అక్క,చెల్లెమ్మలకు ఎమ్మెల్యే పార్థసారథి అండగా నిలవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ ఎమ్మెల్యే పార్థసారథికి రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను చిన్నచూపు చూడకుండ ప్రతిఒక్కరు గౌరవించాల న్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి అక్క,చెల్లెమ్మకు అండగా ఉంటానన్నారు. వారికి ఏ సమస్య వచ్చినా తన వద్దకు వస్తే పరిష్కరిస్తానని తెలియజేశారు.

# గడివేముల ఎస్ఐగా నాగార్జునరెడ్డి బాధ్యతల స్వీకరణ

**గడివేముల, ఆగస్టు19, ప్రభాతవార్త;**



గడివేముల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్ఐగా సి.సి.నాగార్జునరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల బదిలీల్లో భాగంగా గోస్పాడు నుంచి గడివేముల పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. గ్రామాల్లో నాటుసారా, మట్కా, పేకాట, బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతలకు విఘాత ం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది, మండల నాయకులు ఎస్ఐ నాగార్జునరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య నందివర్గం పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

# రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన సుబ్రహ్మణ్యం

**నందికొట్కూరుటౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**



నందికొట్కూరు పోలీసుస్టేషన్ రూరల్ సీఐగా సుబ్రహ్మణ్యం సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతపురం జిల్లా ధర్మవరం సీఐగా పనిచేసే సుబ్రహ్మణ్యం బదిలీపై ఇక్కడికి వచ్చారు. నందికొట్కూరు సర్కిల్ పరిధిలోని జూపాడుబంగ్లా, మిడుతూరు పోలీసుస్టేషన్లలో ఎస్ఐగా పని చేసిన సుబ్రహ్మణ్యం సీఐగా ప్రమోషన్ వచ్చాక నందికొట్కూరు సిఐగా కూడా గతంలో పని చేయడంతో సుబ్రహ్మణ్యంకు ఈ ప్రాంతంపై మంచి అవగాహన ఉంది. రెండవసారి సీఐగా బాధ్యతలు చేపట్టిన సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు19,ప్రభాతవార్త**

శ్రావణ పౌర్ణమి సందర్బంగా దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సిబ్బందిపై ఆరోపణలు వస్తే కఠిన చర్యలు

**- సచివాలయ సిబ్బంది గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల,ఆగష్టు 19,ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులు కూడా రీ ఓపెన్ అవుతున్నాయని సంభంధిత జిల్లా అధికారులు మనసుపెట్టి శ్రద్దతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రత్యేక ఓటర్ల నమోదు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన దనఖాస్తుల స్వీకరణ, సాధారణ బదిలీలు తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్బంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులలో 41 ఫిర్యాదులు రీ ఓపెన్ అయ్యాయ, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన 84 దరఖాస్తుల్లో కూడా ఒక దరఖాస్తు రీఓపెన్ అయినప్పటికి సంభంధిత జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహారించడం సరికాదన్నారు సంభంధిత అధికారుల జాబితా తనకు ఇవ్వాలని కలెక్టర్ డి.ఎల్డిఒను ఆదేశిస్తూ సంభంధిత అర్జీలపై అధికారులు మనసు పెట్టి శ్రద్దగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరు బాగాలేదని అస్తవ్యస్తంగా ఉందని సమయపాలన పాటించకుండా వచ్చి వెళ్ళడం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించే తీరు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎం.డి.ఓ.లు, తాహాసిల్దార్లు, సంభంధిత హెచ్ఓడీలు నియంత్రణలోకి తీసుకుంటు సచివాలయ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయలను పర్యవేక్షిస్తు గ్రామాభివృద్దిలో సచివాలయ సిబ్బంది భాగస్వామ్యులు చేసేలా పనులు కల్పించాలన్నారు. ప్రతి రోజు సచివాలయ సిబ్బంది అటెండెన్స్ తనకు పంపాలన్నారు. అక్రమ బియ్యం రవాణా, క్రైం, ఆర్.ఓ.ఆర్. భూముల ఆక్రమణ తదితర అంశాలపై అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బంది అవినీతికి ఆస్కారం లేకుండా నిబద్దతో పనిచేయాలని ఆరోపణలు వస్తే ఉపేక్షించేది లేదని సంభంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. అధికారులు



సెలవులపై వెళితే మెసేజ్ పెట్టి వెళ్ళడం కాకుండా స్వయంగా కలిసి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఫైలు ఈ-ఆఫీసు ద్వారానే రావాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ మాట్లాడుతు కౌలు రైతుల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో 27,784 సిసిఆర్సి కార్డులలో ఇంకా 7 ఇవేల సిసిఆర్సి కార్డుల లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉందన్నారు.

# అన్నాచెల్లెల్ల ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

**- తెదేపా మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి**

**ఆలూరు,ఆగస్టు 19,ప్రభాతవార్త :**



అన్నాచెల్లెల్ల ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్ అని తెదేపా మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి అన్నారు. సోమవారం విజయవాడలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు రక్షాబంధన్ కట్టారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మీ రక్తం పంచుకోకపోయినా,మీ పేగు బంధం కాకపోయినా,మీ తోడుగా పుట్టకపోయినా ఆ బంధాలన్నింటికంటే నాయందు బలంగా అమ్మలా అండగా నిలిచి,నాన్నలా వెన్నుదన్నుగా నిలిచి,అన్నగా భరోసా ఇచ్చిన మా నారా లోకేష్ అన్నకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దివ్యాంగులకు వీల్ చైర్స్

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** దివ్యాంగుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఆరు వీల్ చైర్స్ పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆరుగురు దివ్యాంగులకు వీల్ చైర్స్ జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రబుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు ఆరుగురు దివ్యాంగులకు ఆరు వీల్ చైర్స్ అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఆగస్టు 15వ తేదీన కూడా 10 వీల్ చైర్స్, 5 ట్రై సైకిల్స్, 5 హియరింగ్ ఎయిడ్స్ అందజేయడం జరిగిందన్నారు. వీల్ చైర్స్ అవసరం ఉన్న వారు సదరం సర్టిఫికేట్, దారిద్ర్యరేఖకు దిగువన సర్టిఫికేట్, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని దరఖాస్తును పరిశీలించి వీల్ చైర్స్ అందజేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు నిర్ణీత సమయంలో పరిష్కారించాలి

**-జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా**

**నంద్యాల,ఆగష్టు 19,ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదలను విచారణ జరిపి చట్ట పరిధిలో నిర్ణీత సమయంలో పరిష్కారించాలని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్‌రాణా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించి ఫిర్యాదులను స్వీరించారు. ఈ సంధర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదలును సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకొని సంభంధిత అధికారులతో స్వయంగా ఫోన్ చేసి మాట్లాడి చట్ట పరిధిలో ఫిర్యాదుల సమస్యలను సత్వరమే పరిష్కారం చూపాలని ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.



## వార్తా ప్రభావం

# ఎమ్మెల్యే మాట నిలబెట్టిన ట్రాన్స్‌కో



**మిడుతూరు, ఆగస్టు19, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మిడుతూరులోని మోడల్ పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో విద్యుత్ బల్బులు ఏర్పాటుకై విద్యుత్ స్తంభాలను ట్రాన్స్‌కో ఏఈ క్రాంతికుమార్ ఏర్పాటు చేసి నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఇచ్చిన మాటను నిలబెట్టారు. ఎమ్మెల్యే ఇటీవల పాఠశాలను సందర్శించినప్పుడు పాఠశాలల ఆవరణలో చీకటి తాండవం చేస్తుందని, ఇక్కడ విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయాలని పలువురు ఆయనను కోరారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని ఏఈకి సూచించారు. మండల టీడీపీ నాయకులు కాతా రమేష్‌రెడ్డి దగ్గరుండి పాఠశాల ఆవరణలో ఎక్కడెక్కడ విద్యుత్ స్తంభాలు అవసరమవుతుందో గుర్తించి అక్కడ స్తంభాలను ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. త్వరలో విద్యుత్ స్తంభాలకు బలుపులు ఏర్పాటుకు కృసి చేస్తామన్నారు. ఈ స్తంభాలకు బల్బులు ఏర్పాటు అయితే పాఠశాల ఆవరణలో చీకట్లు తొలగి వెలుగు రావడం వల్ల విద్యార్థుల సమస్య పరిష్కారంకానుంది. ఈ సమస్యపై వెంటనే స్పందించి పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కాతా రమేష్‌రెడ్డి, టీడీపీ నాయకలు వంగాల శివ, రామిరెడ్డి, వంగాల రమణరెడ్డి, మాజీ ఎంపీటీసీ నారాయణ, ఇంతియాజ్, లక్ష్మినారాయణ, చాంద్‌బాషా, జమాల్, శ్రీనివాసులు, విద్యాకమిటీ చైర్మన్ శివపార్వతి, ప్రిన్సిపాల్ సలీంబాష, వైస్ ప్రిన్సిపల్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపడి 47 గొర్రెలు మృతి

**- బాధితున్ని పరామర్శించిన మండల టిడిపి అధ్యక్షులు ఉగ్రసేనా రెడ్డి**

**అవుకు, ఆగష్టు 19, ప్రభాతవార్త:**



అవుకు మండలంలోని సంగపట్నం గ్రామంలో సోమవారం భారీవర్షం రావడంతో పిడుగుపడి 47 గొర్రెలు మృతి చెందాయి. ఈవిషయం తెలుసు కున్న అవుకు మండల టిడిపి అధ్యక్షులు ఉగ్రసేనా రెడ్డి ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని మృతిచెందిన గొర్రెలను పరిశీలించి బాధితుడు ఎరుకలి వెంకటేశ్వర్లును పరామర్శించాడు. మృతిచెందిన గొర్రెల విలువ దాదాపు రూ.6 లక్షల వరకు ఉంటుంది బాధితుడు తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు ఉగ్రసేనారెడ్డిని కోరారు. ఈకార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల తెలుగుయువత అధ్యక్షులు ఉశేన్‌రెడ్డి, అంకిరెడ్డిపల్లి రవిప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యను పరిష్కరించండి

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 19, ప్రభాతవార్త:**



ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్‌యస్) కార్యక్రమానికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు నగరపాలక కమిషనర్ పివి రామలింగేశ్వర్ సూచించారు. సోమవారం నగరపాలకలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి 14 ఫిర్యాదులు వచ్చాయి. వాటన్నింటిని పారదర్శకత జవాబుదారీ తనంతో పరిష్కరించాలని అధికారులకు కమిషనర్ అదేశించారు. కార్యక్రమంలో ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, మేనేజరు చిన్న రాముడు, ఆర్ఓ జునైద్, ఏసిపి మంజులత, సెక్రెటరీ నాగరాజు, టీడ్కో అధికారి పెంచలయ్య, డిపిఓ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ కృష్ణమూర్తి

**తుగ్గలి,ఆగస్టు 19,ప్రభాతవార్త**



తుగ్గలి ఎస్ఐగా కృష్ణమూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తూ బదిలీపై తుగ్గలికి వచ్చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకు ఎస్ఐ జమీర్ భాష,హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,శ్రీనివాసులుతో పాటు పలువురు కానిస్టేబుళ్లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా విజయ్‌కుమార్ నాయక్ భాద్యతలు స్వీకరణ

**మద్దికెర,ఆగస్టు 19,ప్రభాతవార్త**




మద్దికెర మండల కేంద్రానికి నూతన ఎస్ఐగా విజయ్‌కుమార్ నాయక్ సోమవారం భాద్యతలు చేపట్టారు. గతంలో ఈయన భాకరాపేటలో విధులు నిర్వహించారు. సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడికి వచ్చానని ఎస్ఐ విజయ్ కుమార్ నాయక్ తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా,శాంతి భద్రతలకు ఆటంకం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రమేష్‌బాబు చిప్పగిరికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎస్ఐగా విజయ్‌కుమార్ నాయక్ రావడం జరిగింది.

# ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఉద్యోగస్థులు

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 19, ప్రభాతవార్త:**

కలెక్టరేట్‌లోని సునయన అడిటోరియంలోని "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఎక్కడెక్కడ ఉర్లో నుంచి వస్తు ఉంటారు. వారి సమస్యలు తీసుకోవడానికి కౌంటర్ల వారిగా అన్ని డిపార్టుమెంట్ల ఉద్యోగస్థులు కూర్చొని ఉంటారు. అయితే వారి సమస్య ఏవరికి చెప్పుకోవాలో అని ఆలోచిస్తున్నారు. ఒక ఫ్యాన్ కూడ లేకుండా లైన్‌లో ఎంతో వేడి ఉన్న వేడిని పట్టించుకోకుండా పల్లెటూరి నుంచి వచ్చే సమస్యలను వారి వారి డిపార్టుమెంట్ల వారిగా అప్లోడ్ చేస్తు ముందుకు పంపిస్తున్నారు. ఎవరన్నా ఒక్కరైనా వారి గురించి ఆలోచించి వారికి ఫ్యాన్లు బిగించకపోతార అని ఎదురుచూస్తూ వారి పని వారు చేసుకుంటూ ఉన్నారు.



# వైసిపి నాయకులను ప్రజలు ఓడించినా బుద్ధి రాలేదు..!

**- సర్పంచ్‌ల తీరు మార్చుకోవాలి**

**- టిడిపి అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి**

**పెద్దకడుబూరు,ఆగస్టు 19, ప్రభాతవార్త**



టిడిపికి మెజార్టీ వచ్చిన గ్రామాలను వైసిపి నాయకులు టార్గెట్ చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని గత ఎన్నికల్లో వైసిపి నాయకులను ప్రజలు ఓడించిన బుద్ధి రాలేదని తీరు మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని టిడిపి అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని హనుమాపురం,హెచ్ మురవని గ్రామ సర్పంచ్‌లు, వైసిపి నాయకులు సక్రమంగా నీటి సరఫరా,పారిశుద్ధ్య పనులు చేయకుండ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అలాగే సచివాలయం,ఆర్‌బికె కేంద్రాల్లో పని చేస్తున్న ఉద్యోగులను తమ ఆధీనంలో ఉంచుకుని టిడిపి నాయకులకు పనులు కాకుండ అడ్డుపడుతున్నార న్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చినా మీ ఆధిపత్యం ఏమిటని ఆయన ఫైర్ అయ్యారు. ఈ రెండు గ్రామాలతో పాటు మండలంలో చాలా గ్రామాల్లో వైసిపి నాయకుల ఆగడాలు కొనసాగుతున్నాయని ఇప్పటికైనా వైసిపి నాయకులు తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామన్నారు. మేము చేతకాక ఇంట్లో కూర్చోలేదని సిఎం చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ల ఆదేశాలతోనే సమన్వయం పాటిస్తున్నామని దీనిని చేతగా నితనం అనుకోవద్దని వైసిపి నాయకులను కోరారు. గత ప్రభుత్వంలో మద్యం,ఇసుక, భూకబ్జాలు అనేక దౌర్జన్యాలు చేసి ఇప్పుడు కూడా వైసిపి నాయకులు అవే చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. ఇంకా కొంతమంది అధికారులు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వమే అధికారంలో ఉందనుకుంటున్నారని ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. టిడిపి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి అధికారి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాపురం టిడిపి నాయకులు ఈరన్న,పెద్దయ్య,రంగన్న,రాజు తదితరులు పాల్గొన్నారు.